# పాత మరియు క్రొత్త నిబంధనలలోని బైబిల్ కథలు మరియు బైబిల్ రెఫరెన్స్‌లతో సంబంధిత సిద్ధాంతాలు.

Copyright 2004 by Paul-Timothy. May be freely copied. Download from ww.Paul-Timothy.net

## ప్రాచీన పితరుల కాలంనాటి చారిత్రాత్మక సంఘటనలు వాటిని పోలిన తరువాతి సంఘటనలు మరియు సంబంధిత సిద్ధాంతాలు

**సృష్టి :** (సంబంధిత బైబిల్ సిద్ధాంతాలు : దేవుని నూతన సృష్టి పునరుత్పత్తి మరియు పునర్జన్మ లేక తిరిగి జన్మించుట)

***పాత నిబంధన :*** దేవుడు అశాశ్వతమైన భౌతిక విశ్వాన్ని సృష్టించాడు. ఆదికాండము 1–2.

***క్రొత్త నిబంధన :*** దేవుడు తన నూతన సృష్టి చేయనారంభించాడు. అది ఆధ్యాత్మికమైంది, శాశ్వతమైంది, మరియు పాపం లేనిది. విశ్వాసులు పాలుపంచుకొనే యేసు పునరుత్థానం ద్వారా నూతన సృష్టి ప్రారంభమయ్యింది. మత్తయి 28.

- మన కొరకు ఎదురు చూస్తున్న నూతన ఆకాశం మరియు నూతన భూమితో అది పరిపూర్ణమౌతుంది. ప్రకటన 21–22.
- మనం ఆత్మీయంగా ఆ సృష్టిలో తిరిగి జన్మిస్తాం (యేసు నికోదేముతో అన్నట్టుగా) యోహాను 3:1–7.

***మన స్పందన :*** ఆదిలో దేవుడు మన కొరకు సృష్టించిన మంచి ఈవులన్నింటికై దేవునికి వందనాలు చెల్లించాలి.

- నూతన సృష్టిలో ప్రథమ ఫలమైన యేసు యొక్క పునరుత్థానంలో పాలుపంచుకోవడం ద్వారా దేవుని యొక్క శాశ్వతమైన ఆత్మీయమైన నూతన సృష్టిలో మనం భాగమౌతామని సంతోషంగా ప్రకటించండి. అది తప్ప మరో మార్గం లేదు (యోహాను 14:6).

**శోధన :** (సంబంధిత విషయాలు : పాపము, మరణం, ఆదాము, సాతాను యేసు సాతానును మరియు మరణాన్ని ఓడించాడు)

***పాత నిబంధన :*** మొదటి ఆదాము సాతాను శోధనకు లొంగిపోయి దేవునికి అవిధేయుడయ్యాడు. తద్వారా మానవున్ని పరిశుద్ధుడైన దేవునికి దూరంచేసి మరణం సంప్రాప్తించేలా చేశాడు. (ఆది పాపము) ఆదికాండము 8.

***క్రొత్త నిబంధన :*** కడపటి ఆదాము అయిన యేసు సాతాను శోధనను ఎదిరించి జయించాడు. తద్వారా మానవున్ని దేవునితో సమాధానపర్చి సమస్త మానవాళికి జీవాన్ని దయచేశాడు.

- కడపటి లేదా చివరి ఆదామైన యేసు (1 కొరింథి 15:45) సాతాను శోధనను ఎదిరించాడు. మత్తయి 4. మనలో జీవించే యేసు మనం కూడ సాతానును ఎదిరించడానికి మరియు ఈ లోకాన్ని అధిగమించడానికి సహాయం చేస్తాడు. యోహాను 16–17.
- గెత్సెమనెలో యేసు మరణం పొందేంతగా లేక తన ప్రాణాలనే అర్పించేంతగా తండ్రి చిత్తానికి లోబడ్డాడు. ఇది అత్యున్నతమైన పరీక్ష. మత్తయి 26:36–42.

***మన స్పందన :*** దేవుని యెదుట మన పాపాలను ఒప్పుకొని పశ్చాత్తాప పడాలి. (1 యోహాను 1:8–10)

- సాతానును ఎదిరించాలి. పరిశుద్ధాత్మ శక్తితో దేవుడిచ్చే సర్వాంగ కవచాన్ని ధరించుకోవాలి. (యాకోబు 4:7; ఎఫెసి 6).

**కయీను మరియు హేబెలు** (సంబంధిత విషయాలు రక్తబలి, క్రీస్తు రక్తం)

***పాత నిబంధన :*** పాత నిబంధన ఆరాధనకు నిర్దోష రక్తం చిందించబడుట అవసరమయ్యింది.

- దేవుడు హేబెలు అర్పణను అంగీకరించి రక్తతర్పణం చేయని తన అర్పణను తిరస్కరించడం చూసిన కయీను హేబెలును చంపి, మొదటి హంతకుడయ్యాడు. ఆదికాండము 4.
- బలి అర్పించి ఆ రక్తం లేకుండా తన సన్నిధిలోకి ప్రవేశించిన యాజకుని కుమారులను దేవుడు సంహరించాడు. లేవీ. 10.

***క్రొత్త నిబంధన :*** దేవుని యొక్క శాశ్వత గొర్రెపిల్లయైన క్రీస్తు రక్తం, క్రొత్త నిబంధన యొక్క ఆరాధనలో భాగమయ్యింది.

- తన శరీరం తిని రక్తం త్రాగాలని చెప్పడం ద్వారా యేసు యూదులను ఆశ్చర్యంలో ముంచెత్తాడు. యోహాను 6:26–59.
- మనం దేవున్ని ఆత్మతోనూ, సత్యంతోనూ ఆరాధించాలని యేసు ఒక సమరయ స్త్రీకి చెప్పాడు. యోహాను 4.

***మన స్పందన :*** యదార్థమైన హృదయంతో దేవున్ని ఆరాధించాలి. మన పాపాలను పరిహరించడానికి యేసు అర్పించిన రక్తాన్ని జ్ఞాపకం చేసుకోవాలి. (మత్తయి 26:26–28)

- ఆయన ఏ విధంగా ఆచరించమని చెప్పాడో అదే విధంగా ప్రభురాత్రి భోజనం ఆచరించాలి. (1 కొరింథి 10:16–17; 11:27–32)
- మన గొంతులు జీరబోయే దాకా మనం దేవున్ని స్తుతించవచ్చు కాని మనమాయనకు లోబడకపోతే మన స్తుతి వ్యర్థమే.

**నోవహు :** (సంబంధిత విషయాలు : జలప్రళయం, పశ్చాత్తాపం, శిక్ష, తీర్పు, రెండవ మరణం)

***పాత నిబంధన :*** దుష్టులైన మానవజాతిని శారీరక మరణం ద్వారా శిక్షంచడానికి దేవుడు గొప్ప జలప్రళయాన్ని పంపించాడు. ఆది.కా. 6–9.

***క్రొత్త నిబంధన :*** మనం ఒకవేళ పశ్చాత్తాప పడకపోతే రెండవ మరణం అంటే దేవునితో నిరంతరం ఎడబాటునుభవిస్తూ నరకంలో ఉండడమనే శిక్షను అనుభవించవల్సి వస్తుందని దేవుడు హెచ్చరించాడు.

- ప్రజలందరు పశ్చాత్తాపపడాలని బాప్తిస్మం మిచ్చు యోహాను చెప్పాడు.
- పశ్చాత్తాపపడని పాపులను దేవుడు అగ్నిగుండంలో వేసి శిక్షిస్తాడు (అంతిమ తీర్పు మరియు రెండవ మరణం) ప్రకటన 20:11–15.

***మన స్పందన :*** మన పరలోకపు తండ్రి యొక్క కనికరం, కృప మరియు దయ మనలను పశ్చాత్తాప పడేలా చేయాలి. (రోమా 2:4)

- మన పాపాల విషయమై పశ్చాత్తాపపడి క్రీస్తు నందు విశ్వాసముంచాలి. (మార్కు 1:15)

**బాబెలు :** (సంబంధిత విషయాలు : జాతులు, సంస్కృతులు, భాషలు)

***పాత నింబంధన :*** బాబెలు గోపురం వద్ద దేవుడు వివిధ జాతులను, విభిన్న సంస్కృతులను సృష్టించాడు.

- మనుషులు గర్వించి ఒక మహాపట్టణంలో ఐక్యమత్యంగా ఉండాలనుకొన్నారు. అయితే దేవుడు వేరువేరు భాషలతో వారిని వేరు చేశాడు. ఆదికాండం 10.

***క్రొత్త నిబంధన :*** మహిమలో ఆయన శాశ్వత సింహాసనం ముందు అన్ని జాతులవారు అన్ని సంస్కృతులవారు దేవున్ని స్తుతిస్తారు. ప్రకటన 7:9–17.

***మన స్పందన :*** మనుషుల రాజకీయ శక్తియందు కాదు గాని దేవుని యందే మనం నమ్మకముంచాలి. (జెకర్యా. 4:6)

- వివిధ జాతులు మరియు భిన్న సంస్కృతులను గౌరవించాలి. పరలోకంలో నిత్యత్వమంతా ఆ జాతులు, సంస్కృతులు

గుర్తించబడతాయి. దేవుడు వారికిచ్చిన భిన్నత్వం క్రీస్తు యొక్క వధువును అంటే సంఘాన్ని అంటే అన్ని దేశాలలో, అన్ని జాతుల, అన్ని భాషలు మాట్లాడే విశ్వాసుల సమూహాన్ని సుందరంగా తీర్చిదిద్దుతుంది. (ప్రకటన. 7:9–12)

- అన్ని దేశాలలో శిష్యులను తయారు చేయాలి. (వివిధ సంస్కృతీ సంప్రదాయాలకు చెందిన ప్రజలను, మత్తయి 28:18–20)

**అబ్రాహాముకు దేవుని వాగ్దానం :** (సంబంధింత విషయాలు : వాగ్ధానం, విశ్వాసం, నిబంధన)

***పాత నిబంధన :*** అబ్రాహాము సంతానంలో నుండి ఒకరి ద్వారా అన్ని దేశాలను, అన్ని జనాంగాలను ఆశీర్వదిస్తానని దేవుడు వాగ్ధానం చేశాడు.

- అబ్రాహాము దేవుని నమ్మాడు. దేవుడతని విశ్వాసాన్ని అతని నీతిగా ఎంచాడు. మరియు విశ్వాసియైన అబ్రాహాము సంతానం ద్వారా లేదా ఒక వారసుని ద్వారా అన్ని దేశాలకు ఆశీర్వాదాలను వాగ్ధానం చేశాడు. అంతేగాక ఆ వాగ్ధానాన్ని ఒక నిబంధన ద్వారా స్థిరపర్చాడు. ఆది.కా. 12:1–7; ఆది.కా. 15.
- ఒక అద్భుతమైన విధానంలో అబ్రాహాముకు కుమారున్ని అనుగ్రహిస్తానని దేవుడతనికి వాగ్ధానం చేశాడు. అబ్రాహాము దేవున్ని నమ్మాడు. ఆది 15:1–6.

***క్రొత్త నిబంధన :*** అబ్రాహాము సంతానమైన క్రీస్తు ద్వారా అన్ని దేశాలను ఆశీర్వదిస్తానన్న తన వాగ్ధానాన్ని దేవుడు అంటే క్రీస్తు మాత్రమే నెరవేర్చాడు. ఆ సంతానమే మానవాళిని పాపం నుండి విముక్తులనుచేసి స్వస్థతనిస్తాడు.

- ఆశ్చర్యకరమైన విధానంలో ఒక కుమారునికి అంటే రక్షకునికి జన్మనివ్వడానికి మరియ అంగీకరించింది. లూకా 1:26–56.
- వారు ఆయనయందు విశ్వాసముంచారు గనుక యేసు దయ్యము పట్టిన వ్యక్తిని మరియు అనేకులను స్వస్థపర్చాడు. మార్కు 1:21–34.
- పక్షవాతంతో బాధపడ్తున్న వ్యక్తి స్నేహితులకు అతని పట్ల ఉన్న శ్రద్ధ మరియు వారి విశ్వాసం బట్టి యేసు అతని పాపాలను క్షమించి, స్వస్థపర్చాడు. మార్కు 2:1–12.
- వివిధ దేశాల నుండి వచ్చిన యూదులు యేసును రక్షకునిగా అంగీకరించినప్పుడు, దేవుడు తన పరిశుద్ధాత్మను వారి మీద కుమ్మరించాడు. (పెంతెకోస్తు) అపొస్తలుల కార్యములు 2.
- అన్ని జాతుల వారు రక్షించబడడానికి ద్వారం తెరుస్తూ, అన్యజనుల మీద కూడ దేవుడు పరిశుద్ధాత్మను కుమ్మరించాడు. అపొస్తలుల కార్యములు 10:44–48.

***మన స్పందన :*** మన మంచి పనులను బట్టి లేదా అర్హతను బట్టి కాక విశ్వాసం ద్వారా మనం దేవుని క్షమాపణను పొందాలి. (ఎఫెసి 2:8–10)

- మనం అబ్రాహాము వారసులం. అతనివలె మనం కూడ విశ్వాసముంచినట్లయితే అతనికి వాగ్దానం చేయబడిన ఆశీర్వాదాలను మనం కూడ పొందగలం (గలతి 3:6–12; 4:21–31)
- పరిశుద్ధాత్మ శక్తిద్వారా అన్ని దేశాలలోని ప్రజలకు మనం క్రీస్తును గూర్చి సాక్ష్యమివ్వగలం. (అ॥కా॥ 1:8)
- యేసు నామంలో శారీరక స్వస్థత కొరకు మనం ప్రార్థించాలి. (యాకోబు 5:14–16)
- దేవుడు స్వస్థతనిచ్చినా లేక పౌలు విషయంలో చేసినట్టుగా ఆ అనారోగ్యత అలాగే ఉండనిచ్చి మరొక కృపననుగ్రహించినా, మనం అంగీకరించాలి. (2 కొరింథి 12:7–10 దేవుడు ప్రతి ఒక్కరినీ స్వస్థపర్చుడు. అందరినీ స్వస్థపర్చితే అసలు ఎవరూ చనిపోరు ఆయనతో ఉండడానికి పరలోకానికి వెళ్ళరు!)

**అబ్రాహాము యొక్క విశ్వాసం :** (సంబంధిత విషయాలు విశ్వాసము, ఇస్లామ్, ఇస్సాకు)

***పాత నిబంధన :*** అబ్రాహాము యొక్క విశ్వాసం మంచి పనులకు దారి తీసింది. మరియు దేవుడు వాగ్దానం చేసేలా చేసింది. ఈ వాగ్దానమే పాత మరియు క్రొత్త నిబంధనలకు పునాది అయ్యింది.

- తన అన్న కుమారుడైన లోతు స్వార్థంతో పచ్చిక బయళ్ళున్న ఫలవంతమైన మంచి ప్రదేశాన్ని ఎంచుకొన్నప్పుడు అబ్రాహాము దానికి ఒప్పుకొన్నాడు. ఆదికాండం 13.
- లోతును రక్షించడానికి అబ్రాహాము తన సేవకులను తీసుకొని వెళ్ళి ఐదుగురు రాజులతో యుద్ధం చేశాడు. ఆదికాండము 14.
- అబ్రాహాము యొక్క విశ్వాస ఫలితంగా ఇస్సాకు జన్మించాడు. అతని ద్వారా దేవుడు తన కృపా నిబంధనను స్థిరపర్చాడు. ఆది.కా. 21.
- అతని ఏకైక కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించమని కోరడం ద్వారా దేవుడు అబ్రాహాము విశ్వాసాన్ని పరీక్షించాడు. నిజానికి దేవుడు చేసిన వాగ్దానం ఇస్సాకు ద్వారానే నెరవేర్చబడవల్సి ఉంది. ఆది.కా. 22.
- అబ్రాహాము విశ్వాసం తాత్కాలికంగా బలహీనపడిన ఒక స్వల్ప సమయంలో దేవుని వాగ్ధాన్ని తన స్వంత ప్రయత్నాల ద్వారా నెరవేర్చడానికి ప్రయత్నించాడు. ఆది.కా. 16–17. దాని ఫలితంగా అతడు హాగరు ద్వారా కనిన ఇష్మాయేలు సంతానమైన అరబ్ ముస్లింలు. అతడు శారా ద్వారా కనిన ఇస్సాకు సంతానమైన ఇశ్రాయేలీయులతో ఈనాడు కూడ పోరాడుతున్నారు.

***క్రొత్త నిబంధన :*** మనం తిరిగి జన్మించి, స్వస్థతపొంది, దేవుని ఆశీర్వాదాలను అనుభవించాలంటే మనకు విశ్వాసముండాలని యేసు కోరుతున్నాడు.

- మనం విశ్వాసం ద్వారా ఆత్మీయంగా తిరిగి జన్మించాలని యేసు నికోదేముకు వివరించాడు. యోహాను 3.
- తన యందు విశ్వాసముంచిన ఒక సైన్యాధికారి ఇంట్లో పనిచేసే సేవకున్ని స్వస్థపర్చాడు. మత్తయి 8:5–17.
- వారి విశ్వాసాన్ని బట్టి దేవుడు ఇద్దరు గుడ్డి వారిని స్వస్థపర్చాడు. మత్తయి 9:27–38.

***మన స్పందన :*** విశ్వాసం ద్వారా మనం పొందే రక్షణ మంచి సనులకు దారి తీస్తుంది. లేకపోతే మన విశ్వాసం నిజమైంది కాదన్న మాట. (ఎఫెసి 2:8–10; యాకోబు 1:22–24)

- దేవుని వాగ్దానాన్ని తన స్వంత ప్రయత్నాల ద్వారా నెరవేర్చడానికి అబ్రాహాము ప్రయత్నించేలా చేసినటువంటి అనుమానాలను నిరోధించండి. ఆ ప్రయత్నమే ఇష్మాయేలుకు జన్మనిచ్చింది. అతని సంతానమైన అరబ్బీయులు ఇస్లామ్ మతాన్ని స్థాపించారు. ప్రపంచమంతటిలో అత్యంత చట్టబద్ధమైన మతం, మరియు నియమాలను కఠినంగా పాటించే మతం అదే. (గలతి 3:6–12; 4:21–31)
- ప్రతి దినం పునరుజ్జీవాన్ని పొందాలి – ప్రతి దినం దేవుని వాక్యం చదివి ప్రార్థించాలి. పరిశుద్ధాత్ముడు మనలను దినదినం నూతన పర్చేలా ఆయనను మనలో పనిచేయనివ్వాలి. (2 కొరింథి 4:16)

**అబ్రాహాము యొక్క గృహ నిర్వాహకత్వం :** (సంబంధిత విషయాలు : ఇచ్చుట)

***పాత నిబంధన :*** దేవుడు తాను ఇచ్చిన దానిని జవాబుదారీ తనంతో సరిగ్గా నిర్వహించిన వారిని ఆశీర్వదించడం పాతనిబంధనలో కనబడుతుంది.

- అబ్రాహాము అన్యరాజులతో యుద్ధంచేసి, వారు దోచుకున్న సంపదను తిరిగి సంపాదించి దానిలో నుండి పదవ భాగాన్ని క్రీస్తు వంటి యాజకుడైన మెల్కీసెదెకు కిచ్చాడు. అంతే కాకుండా ఓడిపోయిన రాజులు ఇవ్వజూపిన సంపదను తిరస్కరించాడు. ఆది.కా. 14:11–24.

- పేదరాలైన రూతు ఏరుకొనేందుకు వీలుగా పంటకొసేటప్పుడు కొంత ధాన్యాన్ని వదలమని బోయజు తన పనివారికి చెప్పాడు. రూతు 2.

***క్రొత్త నిబంధన :*** తన సేవకు, మరియు అక్కరతో ఉన్న వారికి ధారాళంగా ఇచ్చే వారికి పరలోకంలో సంపద లభిస్తుందని దేవుడు అపొస్తలుల కార్యములలో వాగ్దానం చేస్తున్నాడు.

- పేద విధవరాలు తన జీవనాధారమైన నాణాలను అంటే తన వద్ద ఉన్న మొత్తం డబ్బును, తాను బ్రతకడానికి ఎంతో అవసరమైన డబ్బును దేవుని కర్పించింది. లూకా 21:1–4.
- బర్నబా తన ఆస్తిని అమ్మి అవసరతలో ఉన్న వారికిచ్చాడు. అ॥కా॥ 4:33–37.
- మంచి సమరయుడు తన శత్రువు మీద దయచూపించి సహాయం చేశాడు. లూకా 10:25–37.
- నమ్మకమైన దాసులను గూర్చిన ఉపమానం చెప్పడం ద్వారా మంచి నిర్వాహకత్వమంటే ఏమిటో, జవాబుదారీ తనమంటే ఏమిటో యేసు స్పష్టంగా వివరించాడు. లూకా 19:11–27.
- కృతజ్ఞతలేని, అపనమ్మకస్థుడైన దాసుని గూర్చిన ఉపమానంద్వారా చెడు నిర్వాహకత్వమంటే ఏమిటో యేసు వివరించాడు. లూకా 16:1–8.

***మన స్పందన :*** దేవుడు మనకిచ్చిన దానిని అంటే అది డబ్బైనా, సమయమైనా, సంపదైనా, మరేదైనా దానిని జాగ్రత్తగా మరియు మేలుకరంగా సంభాళించి మంచి గృహ నిర్వాహకులంగా ఉండాలి. (1 కొరింథి. 4:2)

- సంతోషంగా, మనస్ఫూర్తిగా ఇవ్వాలి, మనం సణుగుతూ అయిష్టంగా ఇచ్చే దానిని దేవుడిష్టపడడు. (2 కొరింథి 9:6–15)

**అబ్రాహాము యొక్క విజ్ఞాపన ప్రార్థన :** (సంబంధిత విషయం విశ్వాసం, విజ్ఞాపన, స్వస్థత)

***పాత నిబంధన :*** పాత నిబంధనలో విశ్వాసంతో ప్రార్థించిన వారి ప్రార్థనలు దేవుడు విన్నాడు.

- లోతు కుటుంబం కొరకు అబ్రాహాము చేసిన శక్తివంతమైన విజ్ఞాపన ప్రార్థన (సొదొమ మరియు గొమొర్ర) ఆది.కా. 18–19.
- దేవాలయాన్ని మరియు ప్రజలను దేవునికి ప్రతిష్టించే సమయంలో సొలొమోను చేసిన శక్తివంతమైన ప్రతిష్ఠ ప్రార్థన 2 దిన. 6; 7:1–4.
- తన ప్రజల పక్షాన పాపాన్ని ఒప్పుకొంటూ ఎజ్రా చేసిన శక్తివంతమైన ఒప్పుకోలు ప్రార్థన–దాని ఫలితాలు (పునరుజ్జీవం) ఎజ్రా 9; 10:1–19.

***క్రొత్త నిబంధన :*** విశ్వాసంతో మనంచేసే ప్రార్థనలకు దేవుడు జవాబిస్తాడు.

- యేసు నామంలో ప్రార్థించడం ద్వారా పేతురు మరియు యోహానులు ఒక కుంటివాన్ని స్వస్థపర్చారు. దానిని బట్టి చెఱసాలలో బంధించబడ్డారు. అపొస్తలుల కార్యములు 3–4.
- అపవిత్రాత్మచేత పీడించబడుతున్న తన కుమారుని స్వస్థత కొరకు ఒక తండ్రి విశ్వాసంతో చేసిన సాధారణ ప్రార్థన. మార్కు 9:14–29.
- పన్ను వసూలుచేసే ఒక పాపి చేసిన చిన్న ప్రార్థన. లూకా 18:9–14.
- మనమెలా ప్రార్థించాలో యేసు మనకు చెప్పాడు. (ప్రభువు నేర్పిన ప్రార్థన) మత్తయి 6:1–15.
- యేసు తన అపొస్తలుల కొరకు మరియు మనకొరకు ప్రార్థించాడు. యోహాను 17.
- యేసు ప్రార్థనలో తన తండ్రి చిత్తానికి లోబడి మన కొరకు తన ప్రాణమర్పించాడు. మత్తయి 26:36–46.

***మన స్పందన :*** మన సంతోషం సంపూర్ణమగునట్లు తన నామంలో మనం ప్రార్థించాలని యేసు చెప్పాడు. (యోహాను 16:24)

- మనం ఎడతెగకుండా ప్రార్థించాలని అపొస్తలుడైన పౌలు చెప్పాడు. (1 థెస్సలోనిక 5:17)
- మనం మన పాపాలను దేవుని ముందు ఒప్పుకోవాలని అపొస్తలుడైన యోహాను చెప్పాడు. (1 యోహాను 1:8–10)

**ఇస్సాకు వధువైన రిబ్కా :** (సంబంధిత విషయాలు : ఇస్సాకు, పెంతెకోస్తు, పరిశుద్ధాత్మ)

***పాత నిబంధన :*** తన కుమారుడైన ఇస్సాకు కొరకు తన స్వంత వారిలోనుండి దేవునినమ్మే ప్రజల నుండి వధువును తీసుకొని రావడానికి అబ్రాహాము తన సేవకున్ని పంపాడు. ఆది.కా. 24.

***క్రొత్త నిబంధన :*** తన కుమారుడైన యేసుకు విశ్వాసియైన వధువును అంటే సంఘాన్ని తీసుకొని రావడానికి దేవుడు పరిశుద్ధాత్మున్ని పంపాడు.

- మనలను మన పాపాల విషయంలో ఒప్పించి, క్రీస్తును మనకు ప్రత్యక్షపర్చడానికి ఆదరణకర్తను పంపిస్తానని యేసు వాగ్దానం చేశాడు. యోహాను 16:7–16.
- పెంతెకోస్తు దినాన పరిశుద్ధాత్ముడు దిగివచ్చాడు. యూదులలో మొదటి సంఘం ప్రారంభమయ్యింది. అపొ.కా. 2.
- అన్యులు కూడ పరిశుద్ధాత్మచేత నింపబడ్డారు. కొర్నేలీ ఇంటిలో అన్యజనుల మధ్య మొదటి సంఘం ప్రారంభించబడింది. అపొ.కా. 10.

***మన స్పందన :*** తన కుమారునికి వధువుగా ఉండడానికి దేవుడు ఎవరిని ఎన్నుకొన్నాడో వారు ఏ దేశంలో ఎంత దూరంలో ఉన్నా సరే వారిని వెదికి సువార్తనందించడం మన బాధ్యత (మత్తయి 28:19–20)

**యాకోబు దేవుని కృపను పొందాడు :** (సంబంధిత విషయాలు యాకోబు, ఏశావు, విశ్వాసం, విశ్వాసం ద్వారా రక్షణ).

***పాత నిబంధన :*** తాను ఎన్నుకొన్న వారికి సార్వభౌమాధికారియైన దేవుడు కృపననుగ్రహించాడు కాని అది వారు మంచి పనులు చేశారని కాదు.

- యాకోబు తన అన్నయైన ఏశావును మోసగించాడు. అయినా దేవుని ఆశీర్వాదాన్ని పొందాడు. ఆది.కా. 27–33.
- హెబ్రీయులు ధర్మశాస్త్రాన్ని పొందకముందు వారి సంస్కృతి సంప్రదాయాలెలా ఉండేవో ఈ సుదీర్ఘమైన కథ వివరిస్తుంది.
- యాకోబు తన అన్నయైన ఏశావుకు జన్మహక్కుగా సంక్రమించిన జ్యేష్ఠత్వాన్ని మోసంతో స్వంతం చేసుకొన్నాడు. ఆది.కా. 27
- యాకోబు దేవున్ని ఆరాధించాడు మరియు పరలోకంలోకి వేయబడిన ఒక నిచ్చెనను చూశాడు. దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలను తిరిగి యాకోబుకు కూడా చేశాడు. ఆది.కా. 28.
- యాకోబు చేసిన మోసానికి దేవుడు శిక్ష విధించాడు. అతన్ని లాబాను మోసం చేశాడు. ఆది.కా. 29.
- యాకోబు ఎన్నో చెడ్డ పనులు చేసినా అతని విశ్వాసాన్ని బట్టి దేవుడతన్ని ఐశ్వర్యంతోనూ, పిల్లలతోనూ ఆశ్వీర్వదించాడు. ఆది.కా. 30.
- ఏశావు మరియు లాబానుల కోపం నుండి దేవుడు యాకోబును కాపాడాడు; యాకోబు దేవదూతతో పోరాడాడు. ఆది.కా. 31–33.

***క్రొత్త నిబంధన :*** దేవుడు చెడ్డ వారిని క్షమిస్తాడు. మరియు వారిని కూడా ఆశీర్వదిస్తాడు. అయితే అది వారి విశ్వాసాన్ని బట్టియే గాని వారి పనులను బట్టి కాదు.

- యేసు పాపం చేసిన స్త్రీని క్షమించాడు, లూకా 7:36-50.
- దేవుడు మంచి వారిని మరియు చెడ్డవారిని తనతో విందుకు ఆహ్వానిస్తాడని యేసు ఒక ఉపమానం ద్వారా వివరించాడు. మత్తయి 22:1-10.
- తానెవరినైతే రక్షించడానికి వచ్చాడో ఆ పాపులతో కలిసి యేసు భోజనం చేశాడు. దానిని బట్టి విమర్శించబడ్డాడు. లూకా 5:27-32.

***మన స్పందన :*** మనం చేసిన పనులను బట్టిగాక మన విశ్వాసాన్ని బట్టి మనలను క్షమించినందుకు దేవునికి వందనాలు చెల్లించాలి. (రోమా 8:28-30; 9:10-18)

- రక్షణను గూర్చిన సువార్తను మంచివారికి మరియు చెడ్డ వారికి కూడ అందించాలి. ఎందుకంటే నశించిన వారిని రక్షించడానికి యేసు ఈ లోకానికి వచ్చాడు. (లూకా 5:32)

**యోసేపు క్షమించాడు :** (సంబంధిత విషయాలు : క్షమాపణ, విజ్ఞాపన, మన న్యాయవాదియైన యేసు)

***పాత నిబంధన :*** తనకు కీడు చేసిన ఇశ్రాయేలు కుమారుల పక్షాన యోసేపు ఒక న్యాయవాదిలా పనిచేశాడు.

- యోసేపు రాజ్యంలో ఉన్నతమైన స్థానం పొందాడు. తనను బానిసగా అమ్మివేసిన తన సోదరుల కొరకు ఫరోను వేడుకున్నాడు. ఆది.కా.37 మరియు 39-45.
- ఈ పెద్ద కథను నీవు చిన్నచిన్న భాగాలుగా ధ్యానించవచ్చు. దీనిలో క్షమాపణ, పవిత్రత, కుటుంబ బాంధవ్యాలు, విజ్ఞాపన మరియు దేవుని ఏర్పాటులను గూర్చిన పాఠాలున్నాయి. యోసేపు యేసుకు ఒక ప్రవచనాత్మకమైన ముంగుర్తుగా ఉన్నాడు. అతడు :

  ఒక గొర్రెల కాపరి

  తండ్రిచేత అమితంగా ప్రేమించబడ్డాడు.

  తన సోదరులైన ఇశ్రాయేలు కుమారులచేత అమ్మబడ్డాడు.

  శోధనను ఎదుర్కొన్నాడు.

  అన్యాయంగా బంధించబడ్డాడు.

  తిరిగి హెచ్చించబడి, రాజు కుడిచేతివైపున కూర్చుండే గౌరవాన్ని ఘనతను పొందాడు.

  తన సోదరుల కొరకు విజ్ఞాపన చేశాడు.

  ఒక బ్రహ్మాండమైన విందులో వారితో తిరిగి ఏకమయ్యాడు.

***క్రొత్త నిబంధన :*** యేసు తండ్రి యెదుట మన న్యాయవాదిగా ఉన్నాడు. మనమాయనకు వ్యతిరేకంగా పాపం చేసినా మన పక్షాన తండ్రిని వేడుకొంటాడు.

- తప్పిపోయిన గొర్రెలను వెదికే మంచి కాపరి యేసు. లూకా 15:1-10.
- తనను సిలువ వేస్తున్న వారిని క్షమించమని యేసు తన తండ్రిని ప్రార్థించాడు. లూకా 23.
- మనం ఇతరులనెందుకు క్షమించాలో యేసు తన శిష్యులకు వివరించాడు. మత్తయి 18:15-35.

***మన స్పందన :*** యేసు మన పక్షాన తండ్రితో మాట్లాడే న్యాయవాది గనుక మనం యేసు నామంలో ప్రార్థించాలి. (యోహాను 16:24; రోమా 8:33-39)

- మనకు వ్యతిరేకంగా పాపంచేసే వారిని, మనకు కీడుచేసే వారిని క్షమించాలి. (మత్తయి 6:14-15; ఎఫెసి 4:32)

# ధర్మశాస్త్రమిచ్చిన మోషే కాలంలో జరిగిన సంఘటనలు ఆ తర్వాత జరిగిన అటువంటివే మరికొన్ని సంఘటనలు

**దేవుడు విమోచకుడైన మోషేను సిద్ధపర్చాడు.** (సంబంధిత విసయాలు:విడుదల, పాపం, స్వాతంత్ర్యం, సహవాసం ప్రభురాత్రి భోజనం)

***పాత నిబంధన :*** తన ప్రజలను ఐగుప్తు దాస్యం నుండి విడిపించి ఒక పరిశుద్ధమైన నూతన జనాంగంగా వారిని తీర్చిదిద్దడానికి ఒక విమోచకున్ని దేవుడు సిద్ధపర్చాడు.

- మోషే జన్మించిన సమయంలో అతన్ని చంపడానికి ప్రయత్నం జరగడంతో పాటు పలు ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకొన్నాయి. నిర్గ.కా. 1-2.
- తన ప్రజలకు నాయకత్వం వహించడానికి దేవుడు మిద్యానులో మోషేను సిద్ధపర్చాడు. ఒక మండుతున్న పొద నుండి అతన్ని పిలిచి ఐగుప్తుకు తిరిగి వెళ్ళి తన ప్రజలను విడిపించమని చెప్పాడు మరియు ఆ కార్యాన్ని నెరవేర్చడానికి అద్భుతమైన శక్తి సామర్థ్యాలనిచ్చాడు. నిర్గ.కా. 2-4.
- మోషే చేసిన మొదటి అద్భుతం నీటిని రక్తంగా మార్చడం, అది ఐగుప్తు యొక్క అసత్య దేవతల మీదికి వచ్చిన శాపం. నిర్గ.కా. 7:13-25.

***క్రొత్త నిబంధన :*** పాపపు బానిసత్వం నుండి తన ప్రజలను విడిపించడానికి దేవుడొక రక్షకున్ని అనుగ్రహించాడు.

- యేసు జన్మించినప్పుడు మరియు బాలయేసును చంపడానికి ప్రయత్నం జరిగినప్పుడు అద్భుతమైన సంఘటనలు జరిగాయి. మత్తయి 1:18-25; మత్తయి 2.
- యేసు సిద్ధపాటు, బాప్తీస్మం, ఆయన దేవుని ప్రియ కుమారుడని తండ్రి సాక్ష్యం. మత్తయి 3:13-17.
- యేసు చేసిన మొదటి అద్భుతం నీటిని ద్రాక్షరసంగా మార్చుట - అది ఒక ఆశీర్వాదం, యోహాను 2.

***మన స్పందన :*** క్షమాపణ నొంది దేవుని ఆశీర్వాదాలననుభవించడానికి మన రక్షకుడును, ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచాలి. (యోహాను 3:16)

**పస్కా గొర్రెపిల్ల :** (సంబంధిత విషయాలు : ప్రభురాత్రి భోజనం, సహవాసం, గొర్రెపిల్ల రక్తం, రక్తం, అర్పణ, పునరుత్థానం)

***పాత నిబంధన :*** తన ప్రజలైన ఇశ్రాయేలీయులు సంవత్సరానికి ఒకసారి ఆచరించాలని దేవుడు పులియని రొట్టెల పండుగ (పస్కా) నేర్పరచాడు. సంఖ్యాకాండం 12. క్రింది విషయాలు గమనించండి.

- ఐగుప్తు దాస్యం నుండి వారిని దేవుడెలా విడుదల చేశాడో ప్రజలు తరతరాల వరకు జ్ఞాపకముంచుకోవడానికి అది సహాయం చేస్తుంది.
- మరణదూత ద్వార బంధాలపై రక్తపు గుర్తును చూసి దేవుని నమ్మిన ఆ బిడ్డల ఇండ్లను దాటిపోయింది.

***క్రొత్త నిబంధన :*** తన రక్తం ద్వారా చేసిన నూతన నిబంధనను స్థిరపర్చడానికి యేసు ప్రభురాత్రి భోజనం ఆచరణను ఏర్పరచాడు. లూకా 22.

- తన రక్తం ధారబోయడం ద్వారా పాపం నుండి మనలను ఆయన ఎలా విడుదల చేశాడో తరతరాలు మనం జ్ఞాపకముంచు కోవడానికి దీనిని చేస్తాం.

***మన స్పందన :*** మనమీ క్రొత్త పస్కా పండుగను ఆచరించేటప్పుడు యేసు శరీరంలోనూ రక్తంలోనూ పాలుపుచ్చుకొంటాం. (1 కొరింథి 10:16-17)

**బానిసత్వం నుండి విడుదల :** (సంబంధిత విషయాలు : బానిసత్వం పునరుత్థానం, నిత్యత్వం, ఎర్రసముద్రం)

***పాత నిబంధన :*** దేవుడు ఇశ్రాయేలీయులను బానిసత్వం నుండి విడుదలచేసి ఎర్రసముద్రము గుండా ఆరిననేలపై నడిపించి బయటకు తీసుకొని వచ్చాడు. ఈ అద్భుతకార్యం పాతనిబంధనకు చారిత్రాత్మక పునాది. నిర్గ.కా. 12-13

***క్రొత్త నిబంధన :*** మరణం నుండి పునరుత్థానం చెందడం ద్వారా యేసు మనలను పాపపు బానిసత్వం మరియు మరణ బంధకాల నుండి విడుదల చేశాడు. లూకా 24.

- విశ్వాసులందరు యేసు పునరుత్థానంలో సాలిభాగస్తులు గనుక ఆయన మనకు నిత్యజీవాన్ని ఇస్తాడు. యోహాను 11.

***మన స్పందన :*** మనకు నిత్యజీవమివ్వగలవాడు మన జీవప్రదాత అయిన యేసు క్రీస్తునందు మాత్రమే మనం విశ్వాస ముంచాలి. (1 కొరింథి 15)

**దేవుడు మన్నాను మరియు నీళ్ళను అనుగ్రహించాడు :** (సంబధిత విషయాలు:జీవజలం, నిత్యజీవం, మన్నా, నిత్యత్వం, జీవాహారం, శాశ్వతజీవం)

***పాత నిబంధన :*** దేవుని అద్భుతమైన శక్తి ద్వారా మోషే అరణ్యంలో ప్రజలందరికీ ఆహారం మరియు నీళ్ళు ఇచ్చాడు.

- దేవుడు ప్రజలకు తినడానికి ఆకాశం నుండి మన్నాను అనుగ్రహించాడు. నిర్గ.కా. 17:1-7.
- దేవుడొక బండ నుండి త్రాగడానికి నీళ్ళిచ్చాడు. సంఖ్యా.కా. 20:1-12.

***క్రొత్త నిబంధన :*** యేసు జీవాహారాన్ని (తన శరీరాన్ని) మరియు జీవజలాన్ని (పరిశుద్ధాత్మను) విశ్వాసులకు అనుగ్రహిస్తాడు.

- యేసు ఎంతో అద్భుతమైన విధంగా 5000 మందికి ఆహారమిచ్చాడు. తర్వాత తన స్వంత శరీరాన్ని పరలోకం నుండి వచ్చే జీవాహారంగా నిత్యత్వమంతటి కొరకు అర్పించాడు. యోహాను 6.
- మనలో నివసించడానికి మరియు మనలను ఆదరించడానికి దేవుని ఆత్మను పంపుతానని యేసు వాగ్దానం చేశాడు. యోహాను 7:37-39; 14:15-36.

***మన స్పందన :*** నిజమైన పరలోకపు ఆహారాన్ని మనం వెదకాలి, ఈ లోకపు ఆహారం కాదు! మరియు దేవుని ఆత్మ నింపుదలను పొందాలి. (మత్తయి 6:31-34; యోహాను 20:21-23)

**దేవుడు తన ప్రజల కొరకు కాపరులను అనుగ్రహించాడు :** (సంబంధిత విషయాలు : పెద్దలు మరియు ఇత్రో)

***పాత నిబంధన :*** దేవుడు పాత నిబంధనలో తన ప్రజలను సంరక్షించడానికి పెద్దలను ఏర్పాటు చేశాడు. నిర్గ.కా. 18:12-27

***క్రొత్త నిబంధన :*** తన సంఘాలను సంరక్షించడానికి దేవుడు పెద్దలను అనుగ్రహించాడు. (అపొ.కా. 14:23వ వచనం గమనించండి)

***మన స్పందన :*** అనుభవమున్న నాయకులు లేని క్రొత్త సంఘాలలో సంఘ స్థాపకులు పెద్దలను ఏర్పాటు చేస్తారు. (తీతు 1:5-9)

- దేవుని సంఘాలలో మన సంరక్షణ బాధ్యత నిర్వహించే పెద్దలకు మనం లోబడాలి. (హెబ్రీ 13:17)

**పది ఆజ్ఞలు :** (సంబంధిత విషయాలు : పాత నిబంధన, క్రొత్త నిబంధన, యేసు ఆజ్ఞలు, ధర్మశాస్త్రం)

***పాత నిబంధన :*** దేవుడు రాతి మీద పది ఆజ్ఞలను లిఖించాడు. ఇశ్రాయేలీయుల జీవన విధానానికి అవే ఆధారం. నిర్గ.కా. 19-20; 31:18.

- దేవుడొక క్రొత్త నిబంధననిస్తానని వాగ్దానం చేశాడు. దానిలో ఆజ్ఞలు రాతిమీద కాక మనుషుల హృదయాలపై వ్రాయబడ తాయని చెప్పాడు. యిర్మీయా 31:31–34.
- పాతనిబంధన ఆజ్ఞలను అతిక్రమించిన వారు మరణానికి పాత్రులు. సంఖ్యా.కా. 25:1–11.

***క్రొత్త నిబంధన :*** తన ఆజ్ఞలకు లోబడమని యేసు మనకు చెప్పాడు. క్రొత్త నిబంధనలో మన ప్రవర్తన అంతటికీ అవే ఆధారం మరియు పునాది. మత్తయి 28:18–20.

- యేసే పునాది రాయి. ఆయన మాటలకు లోబడడం ద్వారా మాత్రమే మనమా రాయిమీద కట్టబడతాం. మత్తయి 7:24–29.
- ఆది సంఘం యేసు ఆజ్ఞలన్నింటికి ఉన్నదున్నట్టుగా లోబడింది. అపొ.కా. 2:37–47.
- వారు పశ్చాత్తాపపడ్డారు. విశ్వాసముంచారు. పరిశుద్ధాత్మను పొందారు. మార్కు 1:15; యోహాను 3:16; 20:22. వారు బాప్తీస్మము పొంది రూపాంతరం చెందిన క్రొత్త జీవితాన్ని ప్రారంభించారు. మత్తయి 28:18–20.

వారు ఒకరినొకరు ప్రేమించుకొన్నారు. అది వారి సహవాసంలోనూ మరియు అక్కరలో ఉన్న వారికి వారుచేసే సహాయంలోనూ కనబడింది. ప్రేమించవల్సిన వారిలో దేవుడు, మన పొరుగువారు, తోటి విశ్వాసులు, అవసరతలో ఉన్నవారు మరియు సరిగ్గా అన్వయించుకొంటే మన శత్రువులు ఉన్నారు. (క్షమాగుణం). మత్తయి 22:36–40; యోహాను 13:34–35; లూకా 10:25–37; మత్తయి 5:43–48.

వారు రొట్టెవిరిచారు (మన ఆరాధనను పోలిన సహవాసం) మత్తయి 26:26–28; యోహాను 4:24.

వారు ప్రార్థించారు (దీనిలో కుటుంబ ప్రార్థనలు, బైబిల్ ధ్యానసమావేశాలు, విజ్ఞాపన ప్రార్థనలు మరియు ఆత్మీయ పోరాటం ఉంటాయి) యోహాను 16:24.

వారు ఇచ్చారు (మన డబ్బు, ఆస్తి, తలాంతులు మరియు సమయానికి మనం గృహ నిర్వాహకులం లేదా జవాబుదారులం) లూకా 6:38.

వారు శిష్యులను తయారు చేశారు. (అంటే క్రీస్తు కొరకు సాక్ష్యమివ్వడం సంఘాన్ని సంరక్షించే కాపరత్వం, వాక్యాన్ని బోధించడం, నాయకులకు శిక్షణ నివ్వడం మరియు మిషనెరీలను పంపించడం) మత్తయి 28:18–20.

- యేసు మనకిచ్చిన ఆజ్ఞలలో ముఖ్యమైనది దేవుని ప్రేమించడం మరియు తోటి మానవులను ప్రేమించడం. పాతనిబంధనలోని ఆజ్ఞలన్నింటి సారాంశం దీనిలో ఇమిడి ఉంది. మత్తయి 22:33–40.
- దేవుని ఆజ్ఞలను నిర్లక్ష్యచేసి మనుషుల ఆజ్ఞలు పాటించమని బలవంతంచేసే పరిసయ్యులను యేసు గద్దించాడు. మార్కు 7:1–23; మత్తయి 23.

***మన స్పందన :*** మనలో పరిశుద్ధాత్మ ఫలాలను ఉత్పత్తిచేసే పరిశుద్ధాత్మునితో ఇప్పుడు మనం నడిపించబడుతున్నాం. (రోమా 8:3–16; గలతీ 5:14–26)

- మరణాన్ని తెచ్చే పాతశాసనంలోని చట్టబద్ధతను మనం తప్పించుకొని జీవాన్ని మరియు స్వాతంత్ర్యాన్ని ఇచ్చే నూతన శాసనాన్ని ఆశ్రయించాలి. (2 కొరింథి 3:3–18)
- పరిశుద్ధాత్ముడు మన పాపాల విషయంలో మనలను ఒప్పిస్తాడు. (యోహాను 16:5–15)

**సబ్బాతు విశ్రాంతి** : (సంబంధిత విషయాలు : చట్టబద్ధత, ధర్మశాస్త్రం)

***పాత నిబంధన :*** దేవుని పాతనిబంధనలో విశ్రాంతి మరియు ఆరాధన కొరకు ఒక దినం ప్రత్యేక పర్చబడింది.

- దేవుడు ఈ లోకమంతటిని సృష్టించిన తర్వాత ఏడవ దినాన విశ్రామించాడు గనుక ఏడవ దినాన్ని ప్రత్యేక పర్చాడు. నిర్గ.కా. 20:8–11.

- సబ్బాతు దినాన ఎవరైనా వంట కొరకు కట్టెలు కొడితే అతన్ని చంపేయాలని దేవుడు తన ప్రజలకు ఆజ్ఞాపించాడు. సంఖ్యా 15:30–36.

  ***క్రొత్త నిబంధన :*** దేవుని క్రొత్త నిబంధనలో ఆరాధన కొరకు మరొక దినం ప్రత్యేకపర్చబడింది.

- వారంలో మొదటి రోజున అంటే యేసు మరణం నుండి పునరుత్థానుడై తిరిగి లేచిన రోజన విశ్వాసులు దేవుని ఆరాధించడానికి కూడుకొన్నారు. దానివల్ల వారు నిత్యముండబోయే నూతన సృష్టివైపు తమ దృష్టిని సారించారు. అ॥కా॥ 20:7.

- యేసు నూతన నిబంధనను ప్రకటించాడు. లూకా 22:13–20.

***మన స్పందన :*** మనం క్రొత్త నిబంధనను పాటిస్తాం. మనం నెరవేర్చలేకపోయిన ధర్మశాస్త్రం నుండి మరియు దాని మరణ శాసనం నుండి అది మనలను విడుదల చేస్తుంది. 2 కొరింథి 3:6–9

- మనం పాతనిబంధనలోని నియమాలు కోరినట్టుగా సున్నతి మరియు ప్రత్యేక దినాలను పాటించవల్సిన అవసరంలేదు. (గలతీ 4:8–10; గలతీ 5:5–14)

- మనం ఏ రోజైనా ఆరాధించే స్వాతంత్ర్యం కలిగి ఉన్నాం. (రోమా 14:1–18)

**విగ్రహారాధన శిక్షించబడింది** : (సంబంధిత విషయాలు : బంగారు దూడ, స్వార్థం)

***పాత నిబంధన :*** బంగారు దూడను పూజించిన వారిని దేవుడు శిక్షించాడు. నిర్గమ 32.

***క్రొత్త నిబంధన :*** ఈ యుగాంతంలో విగ్రహారాధనచేసే వారిని దేవుడు భయంకరమైన తెగుళ్ళతో శిక్షిస్తాడు, ప్రకటన 9.

***మన స్పందన :*** ఏ విధమైన విగ్రహారాధనకైనా మనం దూరంగా ఉండాలి. స్వార్థం కూడా విగ్రహారాధనే అవుతుంది. (1 కొరింథి 10:14, కొలస్సి 3:5)

**అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాల పాటు అరణ్యంలో తిరుగులాడారు** (సంబంధింత విషయాలు : అవిధేయత, వాగ్దాన దేశం, అగ్రిప్ప)

***పాత నిబంధన :*** వాగ్దాన దేశం యొక్క ఆశీర్వాదాలను దేవుడు ఇశ్రాయేలీయులకు వాగ్దానం చేశాడు. కాని వారికి విశ్వాసం లేనందున దానిని స్వతంత్రించుకోవడంలో విఫలమయ్యారు.

- పన్నెండు మంది వేగులవారు దేశాన్ని పరిశీలించి వచ్చారు. అయినా ప్రజలు దానిలో ప్రవేశించడానికి భయపడ్డారు. 40 ఏళ్ళపాటు అరణ్యంలోనే అటూఇటూ తిరుగుతు ఉండిపోయారు. సంఖ్యా 13–14.

  ***క్రొత్త నిబంధన :*** అపొస్తలుడైన పౌలు, రాజైన అగ్రిప్పకు రక్షణ సందేశం అందించాడు కాని అతడు దానిని నమ్మలేదు. అ॥కా॥ 26.

***మన స్పందన :*** దేవుడు మనకు దొరికే సమయంలో అంటే ఆయన మనకింకా అందుబాటులో ఉండగానే మనమాయనను వెదకాలి. యెషయా 55:6–7.

**ప్రత్యక్ష గుడారం :** (సంబంధిత విషయాలు : ప్రత్యక్షగుడారం, దేవాలయం, యాజకత్వం, ప్రధానయాజకుడు, మన ప్రధాన యాజకుడైన యేసు)

***పాత నిబంధన :*** తాను తన ప్రజలను అతిపరిశుద్ధ స్థలంలో కలుసుకోగలుగునట్లు దేవాలయం కొరకు ఒక గుడారాన్ని తయారుచేయమని దేవుడు మోషేకు ఆజ్ఞాపించాడు.

- ప్రత్యక్ష గుడారాన్ని ఏ విధంగా నిర్మించాలో యాజకుల వస్త్రాలేవిధంగా ఉండాలో దేవుడు మోషేకు స్పష్టంగా తెలియజేసాడు. నిర్గమ 25–31, నిర్గమ 35–40.

- లేవీయకాండమంతా అర్పణలు మరియు యాజకత్వ పరిచర్యను గూర్చి వివరిస్తుంది.
- ప్రత్యక్ష గుడారంలో మూడు భాగాలున్నాయి. వాటిలోని వస్తుసామాగ్రితో సహా అవి క్రింద వివరించబడ్డాయి. నిర్గమ 40.

***1.** ఆవరణ :* ప్రజలందరు ప్రవేశించే స్థలం. దానిలో బలులర్పించడానికి ఒక బలిపీఠం ఉండేది. యాజకులు కాళ్ళు కడుక్కోవడానికి ఒక గంగాళం మరియు దానిలో నీరు ఉండేది. (నిర్గమ 38) బలిపీఠం క్రీస్తు యొక్క సిలువకు గుర్తు. ఆయన యొక్క అర్పణ శాశ్వత మైన రక్షణను సంపాదించి జంతు బలులు అర్పించవల్సిన అవసరతను రద్దు చేసింది. (హెబ్రీ 9–10) గంగాళం బాప్తీస్మానికి గుర్తు. దానిలో శుద్ధీకరణనొందిన విశ్వాసులందరు క్రొత్త నిబంధనకు యాజకులౌతారు.

***2.** పరిశుద్ధ స్థలం :* కేవలం యాజకులు మాత్రమే ప్రవేశించగల స్థలం. దీనిలో సన్నిధిరొట్టెలుంచడిన ఒక బల్ల ఉండేది (ప్రభురాత్రి భోజనానికి అది సూచన) ఎప్పుడూ వెలుగుతూ ఉండే ఒక దీపస్తంభం. (పరిశుద్ధాత్ముని సూచన) ఒక ధూపార్తి (ప్రార్థనకు సూచన) ఉండేవి.

***3.** అతి పరిశుద్ధ స్థలం :* కేవలం ప్రధాన యాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి దానిలోకి ప్రవేశించగలడు. ఒక ఎర్రటి పెద్ద తెర దానిని పరిశుద్ధ స్థలం నుండి వేరు పరుస్తుంది. అది క్రీస్తు శరీరానికి గుర్తు. అతి పరిశుద్ధ స్థలంలో నిబంధన మందసం ఉంటుంది. అది బంగారంతో పొదగబడిన ఒక పెట్టెలో ఉంటుంది. దానిమీద చెక్కబడిన కెరూబులు (పరిశుద్ధదూతలు) ఉంటాయి. దేవుని మహిమ దానిమీద ప్రకాశిస్తూ ఉంటుంది. దేవుని సన్నిధి ఆయన ప్రజల మధ్య ఉందని చెప్పడానికి అది నిదర్శనం మరియు యేసు ప్రభువుకు సూచన.

- ప్రత్యక్ష గుడారపు ఆవరణలో ప్రజలు తమ పాపాల తాత్కాలిక పరిహార్థాం బలులర్పించి రక్తప్రోక్షణ చేసేవారు నిర్గమ 29:36–41.
- ప్రధాన యాజకుని కుమారులు రక్తబలి లేకుండా యెహోవా ఆజ్ఞాపించని వేరొక అగ్నిని తమ ధూపార్తులలో తీసుకొని అతి పరిశుద్ధ స్థలంలోకి ప్రవేశించినప్పుడు దేవుడు వారిని సంహరించాడు. లేవీయకాండం 10.
- కేవలం ప్రధాన యాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి ప్రజలందరి పాపపరిహార్థాం బలి అర్పించడానికి అతి పరిశుద్ధ స్థలంలోకి ప్రవేశించేవాడు. లేవీయకాండం 16.
- కొన్ని శతాబ్దాల తర్వాత రాజైన సొలొమోను ప్రత్యక్ష గుడారం స్థానంలో ఒక గొప్ప దేవాలయాన్ని నిర్మించాడు. 1 రాజులు 5–6.

***క్రొత్త నిబంధన :*** తన మరణం, పునరుత్థానం మరియు ఆరోహణం ద్వారా యేసు మన ప్రధాన యాజకునిగా పరలోకపు ప్రత్యక్ష గుడారంలోకి ప్రవేశించాడు.

- యేసు మానవ రూపం దాల్చి శోధించబడి, శ్రమనొంది మన కొరకు పరిపూర్ణ ప్రధాన యాజకుడయ్యాడు. హెబ్రీ 2:14–18.
- శాశ్వతుడైన యేసు, నిరంతరం జీవించే యేసు, పాత నిబంధనలోని ప్రధాన యాజకునికి మరియు తత్సంబంధిత అర్పణలకు, ఆచారాలకు బదులుగా వాటి స్థానంలో ఉన్నాడు. హెబ్రీ 7–9.

***మన స్పందన :*** ధైర్యంగా దేవున్ని సమీపించి, ఇతర విశ్వాసులను ప్రోత్సహించి సహనంతో భరించాలి. హెబ్రీ 10.

**అత్యంత గొప్ప ఆజ్ఞ–నిజమైన ఏకైక దేవున్ని ప్రేమించు :** (సంబంధిత విషయాలు : పిల్లలు, పెళ్ళి)

***పాత నిబంధన :*** దేవుడొక్కడే. మనం మన పూర్ణహృదయంతో ఆయనను ప్రేమించాలి మరియు ఆయన ఆజ్ఞలకు లోబడాలని మన పిల్లలకు బోధించాలి. ద్వితి 6:1–9.

***క్రొత్త నిబంధన :*** వివాహ బంధం గూర్చి యేసు ఉపదేశించాడు మరియు పిల్లల నాశీర్వదించాడు. మత్తయి 5:31-32.

***మన స్పందన :*** భర్త తన భార్యను ప్రేమించాలి. భార్య, తన భర్తకు లోబడాలి. (ఎఫెసి 5:21-33)

- పిల్లలు తమ తల్లిదండ్రులకు లోబడాలని పౌలు బోధించాడు. తండ్రులు తమ పిల్లలను విశ్వాసంలో నడిపించాలని చెప్పాడు. (ఎఫెసి 6:1-4)

**మంత్రతంత్రాలు నిషేధించబడ్డాయి :** (సంబంధిత విషయాలు : ఆత్మలు, రహస్య తాంత్రిక విద్యలు, యేసు దురాత్మలను జయించుట, అపవిత్రాత్మలు, సాతాను యొక్క నాశనం)

***పాత నిబంధన :*** మంత్రతంత్రాలను నిషేధించమని దేవుడు మోషేకు చెప్పాడు. చనిపోయిన వారితో ఆత్మలతో మాట్లాడడం నిషిద్ధమని చెప్పాడు. ద్వితి 18:9-12.

- రాజైన సౌలు ఏన్దోరు అనే ఊరిలో నివసించే ఒక మంత్రగత్తె వద్ద యుద్ధాన్ని గూర్చి విచారణ చేశాడు. దేవుడతని పరిపాలనను అంతటితో అంత మొందించాడు. 1 సమూయేలు 28:6-25; 1 సమూయేలు 31.

***క్రొత్త నిబంధన :*** సాతానుతో సహా అన్ని అపవిత్రాత్మలను క్రీస్తు జయించాడు.

- గదరేనీయుల దేశంలో అనేక దయ్యాలుపట్టి పీడిస్తున్న వ్యక్తి నుండి వాటిని వెళ్ళగొట్టి, అవి పందులలో ప్రవేశించడానికి యేసు అనుమతించాడు. మరెంతో మంది నుండి అపవిత్రాత్మలను పారద్రోలాడు. మత్తయి 8:28-34; మత్తయి 12:22-32.
- ఈ యుగాంతంలో సాతానును వాని పరిపాలనను క్రీస్తు శాశ్వతంగా అంతమొందిస్తాడు. ప్రకటన 12; ప్రకటన 20:1-10.

***మన స్పందన :*** అన్ని రకాల మంత్రతంత్రాలను విసర్జించి వాటికి దూరంగా ఉండాలి. అపవిత్రాత్మలచేత పీడించబడుతున్న వారి కొరకు ప్రార్థించాలి. (గలతీ 5:19-21; లూకా 10:9)

**అగ్ని పరీక్ష :** (సంబంధిత విషయాలు : పరలోకంలో ధనసమృద్ధి, పరలోకం)

***పాత నిబంధన :*** తన పరిశుద్ధ ప్రజల మధ్య యుద్ధం నుండి తెచ్చిన అపవిత్రమైన దోపుడుసొమ్ము ఉండరాదని దేవుడు నిషేధించాడు. విలువైన రాళ్ళు ప్రశస్తమైన లోహాలు మొదలైన వాటిని అగ్నితో శుద్ధిచేసేవారు. సంఖ్యా. 31.

***క్రొత్త నిబంధన :*** నిషేధించబడిన వాటిని మనం పరలోకంలోకి తీసుకొని రాకూడదని దేవుడు హెచ్చరించాడు. మన పనులు అగ్నిచేత పరీక్షించబడతాయని చెప్పాడు. 1 కొరింథి 3:10-15.

- స్వార్థం, ధనాపేక్షలకు దూరంగా ఉండాలని యేసు తాను చెప్పిన ధనవంతుని ఉపమానంతో హెచ్చరించాడు. లూకా 12:14-31.

***మన స్పందన :*** ఈ లోకంలో ధనం సంపాదించడానికి బదులుగా పరలోకంలో ధనం కూర్చుకోవాలి. మత్తయి 6:19-21.

**బిలాము అయిష్టంగా ఇచ్చిన ఆశీర్వాదం :** (సంబంధిత విషయాలు : బిలాము, స్వార్థాపేక్ష, లోభత్వం, శరీరాశ భౌతిక విషయాలపై ఆసక్తి, ఐశ్వర్యం)

***పాత నిబంధన :*** కొంత మంది తమ ధనాన్ని దేవున్ని సేవించడానికి ఉపయోగించారు కొందరు అత్యాశతో దానిని తప్పు మార్గంలో సంపాధించారు లేదా స్వార్థం కొరకు వినియోగించారు.

- ఇశ్రాయేలీయులను శపించడానికి బాలాకు బిలాముకు డబ్బిచ్చాడు. దేవుడు ఒక గాడిదను మరియు ఇతర మార్గాలను ఉపయోగించి బిలాము ఇశ్రాయేలీయులను ఆశీర్వదించేలా చేశాడు. సంఖ్యా. 22-24.

- ధనవంతుడైన నాబాలు స్వార్థంతో దావీదు యొక్క సైనికులు ఆకలితో అల్లాడుతున్నప్పుడు, వారికి ఆహారం ఇవ్వడానికి తిరస్కరించాడు. కాని దేవుడు ఆ పరిస్థితిని మార్చేశాడు. 1 సమూయేలు 25.
- బబులోను దేశం నుండి వచ్చిన రాయబారులకు రాజైన హిజ్కియా రాజ్యం యొక్క ధనాగారాన్ని , చూపించాడు. దానిలో ఉన్నదంతా పోగొట్టుకొన్నాడు. 2 రాజులు 20:12–19.
- ఎంతో ఐశ్వర్యం, ఎంతో మంది భార్యలున్న రాజైన సొలొమోను ప్రతి విధమైన సంతోషాన్ని అనుభవించాడు. అయితే అదంతా వ్యర్థమని తెలుసుకొన్నాడు. (ప్రసంగి 2:1–11)

***క్రొత్త నిబంధన :*** నరకానికి వెళ్ళిన ఒక స్వార్థపరుడైన ధనవంతుని గూర్చిన ఉపమానం ద్వారా ఈ లోకంలో ధనం పోగుచేసుకొనే విషయంలో యేసు హెచ్చరించాడు. లూకా 16:19–31.

***మన స్పందన :*** ధనవంతులైన విశ్వాసులు లేదా ధనాన్ని అపేక్షించేవారు అది బాధను కలిగిస్తుందన్న దేవుని హెచ్చరికను దృష్టిలో ఉంచుకోవాలి. (యాకోబు 5:1–6)

## ఇశ్రాయేలీయుల యొక్క న్యాయాధిపతుల కాలంలో జరిగిన సంఘటనలు – ఆ తర్వాత జరిగిన అటువంటివే మరికొన్ని సంఘటనలు

**యెహోషువ వాగ్దాన దేశాన్ని జయించాడు.** (సంబంధిత విషయాలు : యుద్ధం, సంఘస్థాపన, మిషనరీలు)

***పాత నిబంధన :*** దేవుని కొరకు యెహోషువా వాగ్దాన దేశాన్ని ఆక్రమించుకొన్న అన్య జనాంగాలను ఓడించి వాగ్దాన దేశాన్ని జయించాడు.

- ధైర్యంగా, నిబ్బరంగా ఉండమని, వాగ్దాన దేశం నుండి విగ్రహారాధనచేసే ప్రజలను తరిమేయమనీ దేవుడు యెహోషువాకు ఆజ్ఞాపించాడు. యెహోషువ 1:1–11.
- విగ్రహారాధన చేసే ఎరికో అనే అన్యదేశం కూలిపోయింది. యెహోషువ 6.
- ఒక ద్రోహి చేసిన విగ్రహారాధనను బట్టి దేవుడు యెహోషువా సైన్యాన్ని తాత్కాలికంగా ఓడిపోనిచ్చాడు. యెహోషువ 7–8.
- వాగ్దాన దేశాన్ని పూర్తిగా ఆక్రమించుకోవడానికి యెహోషువ ఎంతో మంది బలవంతులైన రాజులను ఓడించాడు. యెహోషువ 9–11.

***క్రొత్త నిబంధన :*** అపొస్తలులు సువార్తను ప్రపంచంలోని అన్య దేశాలకు తీసికొని వెళ్ళి, సాతానును ఓడించి దేవుని కొరకు ఆ దేశాలను జయించారు.

- అంతియొకయలోని సంఘం మొట్టమొదటిగా మిషనరీలను నియమించి, వివిధ ప్రదేశాలకు పంపించింది. అపొ.కా. 13:1–3.
- పౌలు మరియు బర్నబాలు సుదీర్ఘమైన మిషనరీ ప్రయాణాలుచేసి దూరప్రాంతాలలో విభిన్న సంస్కృతి సంప్రదాయాలుగల ప్రజలకు సువార్త నందిచారు. అపొ.కా. 13–14; అపొ.కా. 16–21.

  యూదా నాయకులకు మరియు దేవుని ఉనికిని సందేహించే ఫేస్తు, అగ్రిప్ప అనే రాజులకు పౌలు సువార్తను ప్రకటించాడు. అలా చేయడంవల్ల చెరసాలలో వేయబడతామని తెలిసినా అతడు సువార్త ప్రకటించడం మానలేదు. అపొ.కా. 20–26.

***మన స్పందన :*** మీ సంఘానికి దేవుడిచ్చిన అపొస్తలులను నిర్లక్ష్యం చేయబడిన ప్రజల వద్దకు పంపించండి. (ఎఫెసి 4:11–12; అపొ.కా. 1:8)

- ఈనాటి అపొస్తలులు ప్రపంచమంతా సువార్తను ప్రకటిస్తూ సాతానును పారద్రోలడం కొనసాగించాలి. (ప్రకటన 15:4)
- దేవుని శత్రువులను ధైర్యంగా ఎదిరించి దానివల్ల కలిగే శ్రమలను భరించాలి. (మత్తయి 10:16–42)

**ఇశ్రాయేలు దేవునిచేత అన్యులు ఆశీర్వదించబడ్డారు.** (సంబంధిత విషయాలు : రాహాబు, దేవుని జనాంగంలో అన్యులకు చోటు, క్రీస్తు సంఘంలో అన్ని జనాంగాలు చేర్చబడుట)

***పాత నిబంధన :*** పాతనిబంధనలో, నమ్మకమైన అన్యులకు, దేవుడు తన జనాంగంలో చోటు కల్పించాడు.

- కనాను దేశానికి చెందిన రాహాబు అనే వేశ్య, దేవుని ప్రజలచేత పంపబడిన వేగుల వారిని విశ్వాసంతో దాచిపెట్టడంవల్ల ఎరికో పట్టణం కూల్చివేయబడినప్పుడు రక్షించబడింది. యెహోషువా 2; యెహోషువా 6:17.
- మోయాబీయురాలైన రూతు అనే విధవరాలు తన అత్తయైన నయోమి పట్ల ఉన్న ప్రేమతో ఇశ్రాయేలు దేశానికి వచ్చి దేవుని యందు విశ్వాస ముంచింది. రాహాబు మరియు రూతు క్రీస్తుయొక్క వంశావళిలో చేర్చబడ్డారు. రూతు దావీదు మహారాజు యొక్క తాతను కన్నతల్లి. అంటే తాతమ్మ అన్నమాట (రూతు గ్రంథం)
- సిరియా దేశపు సైన్యాధికారియైన నయమాను తన అహంకారంతో పోరాడి, తుదకు యొర్దానునదిలో స్నానం చేసిన తర్వాత దేవుడతని కుష్ఠు వ్యాధిని స్వస్థపర్చాడు. 2 రాజులు 5.

***క్రొత్త నిబంధన :*** క్రీస్తు సంఘంలో అన్ని దేశాలకు చెందిన అన్ని జాతుల వారుంటారు.

- ఒక సీదోను మహిళ యొక్క విశ్వాసాన్ని యేసు పరీక్షించి, దానికి ప్రతిఫలమిచ్చాడు. మత్తయి 15:21–28.
- ఒక రోమా శతాధిపతి యొక్క విశ్వాసాన్ని బట్టి యేసు అతని సేవకున్ని స్వస్థపర్చాడు. లూకా 7:1–10.
- అపొస్తలుడైన పౌలు అనేక దేశాలకు సువార్తను ప్రకటిస్తూ మిషనరీ ప్రయాణాలు చేశాడు. అ॥కా॥7 13–14; 17–20.

***మన స్పందన :*** అన్ని దేశాలకు వెళ్ళి అన్ని జనాగంగాలలో శిష్యులను తయారుచేయమని యేసు మనకు ఆజ్ఞాపించాడు. లూకా 24:46–48; మత్తయి 28:18–20.

**గిద్యోను బలహీనతలో బలాన్ని పొందాడు :** (సంబంధిత విషయాలు : గిద్యోను, దావీదు గొల్యాతును హతమార్చడం పేతురు యేసును ఎరుగనని చెప్పడం, ఆత్మీయ పోరాటం)

***పాత నిబంధన :*** పాత నిబంధనలో బలవంతులను ఓడించడానికి దేవుడు బలహీనులను వాడుకొన్నాడు.

- కేవలం 300 మంది సైనికులతో దేవుడు చెప్పిన ఆశ్చర్యకరమైన సూచనలను పాటించిన గిద్యోను ఒక పెద్ద సైన్యాన్ని ఓడించాడు. న్యాయాధిపతులు 6–7.
- దావీదు అనే బాలుడైన గొర్రెల కాపరి ఫిలిష్తీయుడైన మహాకాయున్ని ఓడించాడు. 1 సమూయేలు 17.

***క్రొత్త నిబంధన :*** క్రొత్త నిబంధనలో బలహీనులైన వారిని ఎన్నో లోపాలున్న వారిని గొప్ప కార్యాలు చేయడానికి దేవుడు వాడుకొన్నాడు.

- పేతురు యేసును ఎరుగనని అబద్ధమాడాడు. కాని అతడు పరిశుద్ధాత్మను పొందిన తర్వాత దేవుడతన్ని గొప్పగా వాడుకొన్నాడు. మత్తయి 26:31–35, 69:75.

***మన స్పందన :*** మన పాపాలు మరియు బలహీనతలు దేవుని ముందు ఒప్పుకోవాలి.

- మానవ జ్ఞానం మరియు ఐశ్వర్యంలో కాకుండా దేవుని శక్తిలో విశ్వాసముంచాలి. 1 కొరింథి 1–2
- "నన్ను బలపర్చే క్రీస్తులో నేను సమస్తం చేస్తాను" అని చెప్పిన పౌలులా బలమివ్వమని దేవున్ని ప్రార్థించాలి. ఫిలిప్పి 4:13

- దేవుడిచ్చే సర్వాంగకవచం మరియు ఆయుధాలు ధరించి ఆత్మీయ పోరాటం చేయాలి. (ఎఫెసి 6:10-18)

**రూతు :** (సంబంధిత విషయాలు : మహిళా నాయకులు, మహిళలు గౌరవించబడడం)

***పాత నిబంధన :*** రూతు, దెబోరా, ఎస్తేరు వంటి విశ్వాసంగల నమ్మకమైన మహిళలు తన పనిచేయడానికి దేవుడు సామర్థ్యమిచ్చాడు.

- ఇశ్రాయేలీయులకు విడుదల నివ్వడానికి జరిగిన సైనిక పోరాటానికి దెబోరా ధైర్యంగా నాయకత్వం వహించింది. న్యాయా. 4-5; రూతు మరియు ఎస్తేరు గ్రంథాలు కూడా చూడండి.

***క్రొత్త నిబంధన :*** క్రొత్త నిబంధనలో విశ్వాసంగల స్త్రీలు తన పనులు నెరవేర్చేలా దేవుడు చేశాడు.

- మరియ ప్రభువు దాసురాలిగా ఉండి ఆయన చిత్తం నెరవేర్చడానికి సమ్మతించింది. ఒక అద్భుతమైన గీతం ఆలపించింది. లూకా 1:22-56.
- ప్రిస్కిల్ల తన భర్తతో కలిసి గుడారాలు కుడుతూ అనేక సంఘాలు స్థాపించబడడానికి సహాయపడింది. అంతే కాకుండా అపొల్లోకు శిక్షణనిచ్చి విశ్వాసంలో స్థిరపర్చింది. అపొ.కా. 18.
- దోర్కా పేదవారి కొరకు వస్త్రాలు తయారుచేసేది. అపొ.కా. 9:36-43.

***మన స్పందన :***

- స్త్రీలను గౌరవించి తగిన స్థానమివ్వాలి. మరియు సుగుణసంపన్నులు, విశ్వాసులైన స్త్రీలను ప్రశంసించాలి. (సామెతలు 31:10-31; ఎఫెసి 5:21-33)
- దేవుడు వారికిచ్చిన సామర్థ్యాలనుసరించి స్త్రీలు వివిధ పరిచర్యలు చేసేలా ప్రోత్సాహించాలి. (ఉదా : ఫిలిప్పు కుమార్తెలు. అపొ.కా.7 21:8-9)

**ఫిలిష్తీయులు పవిత్రమైన నిబంధన మందసాన్ని పట్టుకొన్నారు :** (సంబంధిత విషయాలు : శిక్ష, శ్రమలు, నిబంధన మందసం, స్తెఫెను, చిత్రహింసలు, హతసాక్షులు)

***పాత నిబంధన :*** పాపాలు, తప్పులు చేస్తున్న తన ప్రజలను శిక్షించడానికి దేవుడు దుష్టజనాంగాలను అనుమతించాడు. అలాగే వారి మేలు కొరకు నీతిమంతులు శ్రమపడడానికి కూడ అనుమతించాడు.

- దేవుని ప్రజలు తరచుగా విగ్రహారాధన మరియు ఇతర పాపాలలో ఎలా పడిపోయారో, అప్పుడు అన్యజనులు వారిని పాలించడానికి దేవుడెలా అనుమతించాడో వివరించే ఉదాహరణలను “న్యాయాధిపతులు” గ్రంథం వివరిస్తుంది. వారు పశ్చాత్తాపపడినప్పుడు వారిని విడుదల చేయడానికి దేవుడు ఒక నాయకున్ని పంపేవాడు. వారు పరుల పాలన నుండి విడుదల నొంది కొన్ని రోజులు శాంతి సమాధానాలతో జీవించేవారు కాని కొన్ని రోజులకు తిరిగి పాపం చేసేవారు మళ్ళీ అవేఅవే సంఘటనలు పునరావృతమయ్యేవి.
- సమ్సోనుకు అనైతికత ఒక బలహీనతగా మారినా, విగ్రహారాధికులైన ఫిలిష్తీయుల నుండి ఇశ్రాయేలీయులను రక్షించడానికి దేవుడతన్ని ఉపయోగించుకొన్నాడు. న్యాయాధిపతులు 14-16.
- ఫిలిష్తీయులు నిబంధన మందసాన్ని పట్టుకొని తమ దేవతయైన దాగోను గుడిలో ఉంచారు. మూడవ దినాన దాగోను తలతెగి క్రిందపడింది. ఏ విధంగానైతే యేసు పురాతన సర్పమైన సాతాను యొక్క మరణసామ్రాజ్యంలోకి ప్రవేశించి, దాని తలను చితకగొట్టి మూడవ దినాన తిరిగి లేచాడో అదే విధంగా అది జరిగింది. బండికి కట్టబడిన ఎద్దులు ఎవరూ తోలకుండానే నిబంధన మందసాన్ని బండిపై ఇశ్రాయేలు దేశానికి తీసుకొని వచ్చాయి. విజయుడైన యేసు పునరుత్థానుడైన తర్వాత తన శిష్యులకు కనబడి మహిమలోకి ఆరోహణమవడాన్ని అది సూచిస్తుంది. 1 సమూయేలు 4-6.

- యోబు నీతిమంతుడైనా అత్యంత భయంకరమైన శ్రమలననుభవించాడు. అతడు దేవున్ని ప్రశ్నించాడు. కాని ఆయనకు ఎదురు తిరగలేదు. యోబు 1-42. (ఇదొక పెద్దకథ దీనిని చిన్నచిన్న భాగాలలో సంక్షిప్తంగా వివరించవచ్చు. ఈ గ్రంథంలో 1-4 మరియు 40-42 అధ్యాయాలు కీలకమైనవి)

***క్రొత్త నిబంధన :*** మనం భవిష్యత్తులో ఆయన మహిమలో పాలుపంచుకోనగలునట్లు మనమిప్పుడు శ్రమలననుభవించడానికి దేవుడనుమతిస్తాడు. తన బిడ్డలను శ్రమపెట్టే వారిని దేవుడు శిక్షిస్తాడు.

- రాజైన హేరోదు బాప్తిస్మమిచ్చు యోహాను మాటలను పెడచెవినపెట్టి యాకోబును మరియు ఇతరులను చంపేశాడు. కాని అతడు పురుగులుపడి చనిపోయాడు. అపో.కా.12.
- యేసును నమ్మని యూదులు స్తెఫెనును రాళ్ళతో కొట్టిచంపారు. ఇతర క్రైస్తవులను హింసించారు. ఫలితంగా క్రైస్తవులు వివిధ ప్రదేశాలలో చెదిరిపోయారు. వెళ్ళిన ప్రతి చోటా సువార్తను ప్రకటించారు. అది ఎంతో మందికి ఆశీర్వాదమైంది. అపో.కా.7-8.
- అపొస్తలుడైన పౌలు యూదులచేత హింసించబడ్డాడు, రాళ్ళతో కొట్టబడ్డాడు, దొంగలచేత దోచుకోబడ్డాడు, ఓడబద్దలై శ్రమపడ్డాడు. 2 కొరింథి 11:22-23; అపో.కా.7:27-28.

***మన స్పందన :*** మనం క్రీస్తు కొరకు శ్రమలననుభవించవల్సి వస్తే సంతోషించాలి. ఎందుకంటే మహిమలో మనకు లభించబోయే బహుమానం ఎంతో గొప్పది. (1 పేతురు 4:12-19)

- ఈ లోకం క్రీస్తును ద్వేషించింది గనుక మనలనూ ద్వేషిస్తుంది. కాబట్టి మనమిక్కడ శ్రమలననుభవిస్తాం. కాని వాటిని బట్టి మనకు ప్రతిఫలం లభిస్తుంది. (యోహాను 15:18-27; రోమా 8:17-39)
- యేసు మనపై మోపే సిలువను మనం భరించాలి. (లూకా 9:22-26)

## ఇశ్రాయేలు రాజులకాలం నాటి సంఘటనలు వాటితో గతంలో సంభవించిన సంఘటనలు

**దేవుడు ఇశ్రాయేలు యొక్క నాయకులను సిద్దపరచెను** (సంబంధిత విషయములు : సమాయేలు, హన్నా, ఏలి, సౌలురాజు, యెష్షయ, అపోస్తలుల సిద్దపాటు).

***పాత నిబంధన :*** యోసేపు, మోషే మరియు దానియేలు వంటి ప్రవక్తలను, నాయకులను, భిన్నమైన పద్ధతుల ద్వారా సిద్దపరచెను.

- మోషే తన ప్రజలను సేవించుటకు ఐగుప్తు ధనమును త్యజించి నిందను భరించెను (హెబ్రి 11:24-28).
- హన్నా తన చిన్నవాడైన సమాయేలును దేవుని సేవించుటకు ప్రధానయాజకుడైన ఏలివద్ద వదలెను. సమాయేలు ఏలి కొరకు వులిని పడబోవు సందేశమును పొందెను (1 సమూయేలు 1-3 అధ్యాయములు).
- ఇజ్రాయేలీయులు వారిని నడిపించుటకు ఒక రాజును అభిషేకించుమని సమాయేలును కోరిరి. సమాయేలు ఏమి జరుగునో యని వారించెనుగాని వారు పట్టుపట్టినందున సౌలును రాజుగా అభిషేకించెను (1 సమూయేలు 8-10 అధ్యాయములు).
- సౌలు ప్రారంభములో మంచిగానే పరిపాలనచేసెను, ఇశ్రాయేలు యొక్క శత్రువులనెందరినో ఓడించెను. ఆ తరువాత కొన్ని ఉపేక్షించరాని పొరపాట్లు చేసెను (1 సమూయేలు 11-15 అధ్యాయములు).
- దావీదు మోషేవలే తనతండ్రి యెష్షయి గొఱ్ఱెలను కాయుటలో మంచినైపుణ్యతను అతను కుర్రవానిగా నున్నపుడే నేర్చుకొనెను. (1 సమూయేలు 16:1; 17:33-37).
- దావీదు బలవంతుడైన యుద్ధాశూరుడాయెను, కాని సౌలు రాజు అసూయచెందినవాడై దావీదును అటుఇటు పరుగులెత్తునట్లు, దాగుకొనునట్లు బలవంతము చేసెను. (దావీదు కీర్తనలు ఎక్కువభాగము ఈ విషయములనే

ప్రతిబింబింపజేయుచున్నవి (1 సమూయేలు 18-31 అధ్యాయములు). ఈ అధ్యాయములు ఎక్కువభాగము యుద్ధసంబంధమైన కథలు కలిగియున్నవి.

- యెష్షయి ప్రవక్త దేవాలయంనందు భయంకరమైన దర్శనమును చూచెను. తాను పాపియని తలంచి సింహాసనం ఎదుట చచ్చినవానివలె పడెను. (యెష్షయ 6 అధ్యాయము)
- యెరుషలేము పతనమగునని యిర్మియా ప్రవక్త ప్రవచించినపుడు, ఎన్నో హింసలు పొందవలసి వచ్చెను. గోతిలోనికి కూడ పడద్రోయబడెను. (యిర్మి॥ 38 అధ్యాయము)

***క్రొత్త నిబంధన :*** క్రొత్త నింబంధనలో దేవుడు తన నాయకులను సిద్దపరచెను. పేతురు మరియు పదనొకండుగురు అపోస్తలలు.

- భోధకుడైన యేసుతో మూడు సంవత్సరములు కూడనుండిరి. (మార్కు 3:13-19)
- అపోస్తలుడైన పౌలు ఎన్నో హింసలు అనుభవించెను. అపోస్తలుడుగా తనపని ఆరంభించక ముందు అరేబియాలో సమయము గడిపెను. (గలతీ॥ 1:11-24)

***మన స్పందన :*** త్యాగముతో మనము ప్రభువు సేవకొరకు బాగుగా సిద్దపడవలెను.

- ఈ సిద్దపాటులో వాక్య పఠనవుంటుంది (ఇప్పుడు మీరు చేయుచున్నట్లు) మీ కుటుంబీకులు, మీ సమాజము, క్రొత్త నాయకులకు బోధించుట యుండును. (2 తిమోతి 2:2)

**ఇశ్రాయేలు యొక్క మంచి రాజులు :** (సంబంధిత విషయాలు : దావీదు యొక్క మంచి పరిపాలన, సోలోమోను, వినయము, షీబారాణి, ఇశ్రాయేలు మంచిరాజులు, పెద్దలు).

***పాత నిబంధన :*** దేవుని ప్రజలు విగ్రహములనుండి మళ్ళి, ఆయనకు విధేయులైనప్పుడు, దావీదు మరియు సోలోమోను లాంటి మంచి నాయకులు వారిని పరిపాలించునట్లు చేసెను. మరియు వారెప్పుడైతే విగ్రహములను పూజించిరో అప్పుడు దేవుడు క్రూరులైన చెడ్డ రాజులు పరిపాలించునట్లు చేసెను. ఎక్కువమంది రాజులు చెడ్డవారే.

- సోలోమోను దేవునివద్దనుండి జ్ఞానమును అడిగి పరిపాలన ప్రారంభించెను. ఆయన వివేకముగల నిర్ణయములు దూర దూర ప్రజలను సహితము ఆకర్షించెను. (1 రాజులు 3; 4:21-34)
- సోలోమోను దేవుని మందిరమును నిర్మించి, ఎంతో ఆడంబరముతో, వుత్సాహముతో దేవుని నిబంధన మందసమును మందిరములోనికి తచ్చెను (1 రాజులు 8వ అధ్యాయము).
- సొలోమోను వైభవమును చూచుటకు దూరమునుండి షీబారాణి వచ్చి, సోలోమోను యొక్క జ్ఞానమునకు, ధనసంపదకు ఆశ్చర్యపడెను (1 రాజులు 10:1-13).
- సొలోమోను పరిపాలన క్రింద ప్రజలు అంతులేని అభివృద్ధిని అనుభవించిరి (1 రాజులు 10:22-29).
- యెహోషాపాతు విగ్రహములను తొలగించి, దేవుని ధర్మశాస్త్రమును విద్యాసంస్థలలో బోదింపజేసెను (2 దినవృత్తా॥ 17-18 అధ్యాయములు)
- చిన్నవాడైన యోషియారాజు, తన సలహదారుల మాటలు వినినవాడై, ఇశ్రాయేవీయులకు ఆత్మీయ పున:ప్రారంభము తెచ్చెను (2 రాజులు 22-23 అధ్యాయములు).
- ఉజ్జీయా, ఆసాపులవలె హిజ్కియారాజు యూదాకు అభివృద్ధితీసికొనివచ్చెను. (2 దినవృత్తా॥ 29-32 అధ్యాయములు)

***క్రొత్త నిబంధన :*** ఎప్పుడైతే వారు వాక్యమును అనుసరించుచు, పరిశుద్ధాత్మచేత నడిపింపబడుచూ వచ్చిరో దేవుడు తన సమాజమును సేవించుటకు మంచి నాయకులను యిచ్చెను.

- పౌలు తన శిష్యుడైన తీతుకు, మంచి నాయకులను, క్రొత్త సమాజములను కాయుటకు పెద్దలను ఏర్పరచమని

చెప్పెను (తీతు 1:5–9).

**ఇశ్రాయేలు ప్రవక్తలు :** (సంబంధితవిషయాలు : హెచ్చరిక, ఏలియా, ఆహాబయులు, మారుమనస్సు, అబద్ధప్రవక్తలు).

***పాత నిబంధన :*** చెడ్డవారైన రాజులను హెచ్చరించుటకు మరియు ప్రజలు మారుమనస్సు పొందునట్లు దేవుడు ప్రవక్తలను యిచ్చెను.

- బుద్ధిహీనుడైన సొలోమోను కుమారుడు రెహబాము, ప్రజలమీద భారముగానున్న కఠినమైన పన్నులభారము తగ్గంచుటకు అంగీకరించలేదు. ప్రతిఫలముగా యెరోబాము మరియు ఉత్తరరాజ్యము, యూదా దక్షిణరాజ్యముఆయెను (1 రాజులు 12 అధ్యాయము).
- ఉత్తరరాజ్యమైన ఇశ్రాయేలును మొదటి రాజుగా పాలన చేయుచున్న యెరోబాము ప్రవక్త మాటలను లెక్కచేయక, హేయమైన విగ్రహారాధనను ప్రవేశపెట్టెను (1 రాజులు 13 అధ్యాయము).
- యెరోబాము యొక్క చెడుమాదిరిని ఎందరోరాజులు అనుసరించిరి. ఆహాబురాజు ఇశ్రాయేలు వారందరు విగ్రహారాధన చేయుటకు సమ్మతించెను. అయితే ప్రవక్తయైన ఏలియా నిర్జీవమైన విగ్రహములకంటె ఇశ్రాయేలు దేవుడు సజీవుడు మరియు మిక్కిలి శక్తివంతుడు అని నిరూపించుటకు ఎన్నో అద్భుతములు చేసెను (1 రాజులు 17 అధ్యాయము).
- బయలు యెక్క ప్రవక్తలను ఏలియా సవాలు చేసి కర్మేలు పర్వతముమీద వివాదనకు ఆహాబును, తనను కలవమని చెప్పెను. (1 రాజులు 18 అధ్యాయము)
- ఏలియా ఒంటరివాడై నారాశజెందెనుగాని దేవునిదూత చేత బలపరచబడెను (1 రాజులు 19 అధ్యాయము)
- చెడ్డవాడైన అహాబు రాజును మారుమనస్సు పొందునట్లు ఒప్పించెను (1 రాజులు 21 అధ్యాయము).
- మీకా యొక్క ప్రవచనమును ఆహాబు తిరస్కరించి, తీవ్రమైన తన స్వంతమరణమునకు కారణమాయెను (1 రాజులు 22 అధ్యాయము)
- చెడ్డరాజు అహజ్య యొక్క వర్తమాచికులమీదికి పరలోకమునుండి అగ్నిరప్పించెను (2 రాజులు 1 అధ్యాయము).
- అగ్ని రథములమీద ఏలియాను పరలోకమునకు దేవుడు తీసికొనెను, కాని ప్రభువు అతని రెండింతల ఆత్మ శక్తిని శిష్యుడైన ఎలీషా మీదికి పంపించెను (2 రాజులు 2 అధ్యాయము).
- మోయాబు సైన్యమును అద్భుతమైన రీతిలో ఓడించునట్లు ఎలీషా ఇశ్రాయేలు రాజైన యెహోరాముకు సామర్థ్యమును కలుగజేసేను (2 రాజులు 3 అధ్యాయము)
- ఒక భీద విధవరాలు తన అప్పులు తీర్చుకొనునట్లు దేవుని శక్తిచేత ఎలీషా సాధ్యపరచెను (2 రాజులు 4 అధ్యాయము).
- సిరియాసైన్యాధిపతియైన నయమానుకున్న కుష్ఠరోగము నుండి శుద్ధియగునట్లు చేసెను (2 రాజులు 5 అధ్యాయము).
- (2 రాజులు 7:24–33; 2 రాజులు 8 అధ్యాయము).
- దేవుని తీర్పును, యెరూషలేము పతనమును యిర్మీయా ముందుగానే తెలియజేసెను గాని రాజు వినలేదు (2 దినవృత్తా॥ 36:11–23; యిర్మీయా 36 అధ్యాయము).
- రాజులు, ప్రజలు బహుగా చెడ్డవారై వృద్ధిపొందిరి మరియు చివరకి యెరుషలేము పతనమాయెను. చాలామంది బబులోనుకు చెఱగా కొనిపోబడిరి (2 దినవృత్తా॥ 36 అధ్యాయము).
- యోనా, మొదటి మతప్రచారకుడుగా వేరే దేశమునకు పంపబడెను. దేవుడు యోనా విధేయుడగునట్లు నేర్పునంతవరకు, దేవుని ఆజ్ఞను ఎదిరించెను (యోనాగ్రంధులు).

***క్రొత్త నిబంధన :*** యేసు ప్రజలందరిని మారుమనస్సు నొందుటకు పిలిచెను. చెడ్డ నాయకులను గురించి హెచ్చరించెను. దేవుని ప్రజలు త్రోవతప్పునట్టు తోడేళ్ళు వారిని నడిపించును.

- ఒక పాపి మారుమనస్సు నొందిన యెడల పరలోకములో సంతోషించుదురు అని తెలియజేయుటకు యేసు తప్పిపోయన గొఱ్ఱె ఉపమానమును చెప్పెను (లూకా 15:1–10).
- మనుష్యులు మారుమనస్సు పొందునట్లు, యేసు దేవుని కృపను తెలియజేయు, బుద్ధిలేని కుమారుని యొక్క ఉపమానముతో విశదపరచెను (లూకా 15:11–32).
- పెంతెకోస్తుపండుగ దినమున పేతురు సువార్తను ప్రకటించి, ఎక్కువ సంఖ్యలో వినుచున్న వారిని మారుమనస్సు నొందుటకు పిలుపునిచ్చెను (అ.కా॥ 2:1–41).
- యేసు సబ్బాతు దినమున ఒక గ్రుడ్డివానిని స్వస్థపరచెను, అయితే వంచకులైన మతనాయకులు సబ్బాతు దినమున స్వస్థపరచెనని ఆయనమీద కోపపడిరి (యోహాను 9 అధ్యాయము).
- తార్సువాడైన సౌలు క్రైస్తవులను చెఱసాలలో వేసెను మరియు వారి చావుకు కారణమాయెను, కాని మార్పుచెందెను, తదుపరి అపోస్తులుడైన పౌలుగా మార్పుచెందెను (అ.కా॥ 9:1–31).
- భక్తిగల క్రైస్తవ నాయకులుగా నటించే తోడేళ్ళ విషయమై యేసు హెచ్చరించెను, వారు అబద్ధనాయకులు (మత్తె॥ 7:15–20).
- హేరేదు యొక్క వ్యభిచారమును బట్టి, అతనిని బాప్తీస్మమిచ్చు యోహాను హెచ్చరించెను. హేరోదు యోహానును చెఱసాలలో వేయించి ఆతరువాత తల నరికించెను (మత్త ॥ 14వ అధ్యాయము).
- పరిసయ్యుల పులిపుండి స్వభావమును, స్వనీతపరులు మరియు మనుష్యల పద్ధతులను యేసు హెచ్చరించెను (లూకా 12:1; మత్త 15:1–20).
- తోడేళ్ళు (అబద్ధనాయకులు) వారి సమాజమును చెడగొట్టుదురు, మరియు విభజించుటకు ప్రయత్నించెదెరు అని ఎఫెసులోని పెద్దలను పౌలు హెచ్చరించెను (అ.కా॥ 20:28–32).
- యోహాను ప్రవచనములో విశ్వాసులయెడల దయలేని అంత్యక్రీస్తు హింసలను గురించి దేవుడు హెచ్చరించెను.
- మారుమనస్సు పొందని మనుష్యలమీదికి వచ్చు భయంకరమైన తీర్పుగూర్చి కూడ యోహాను యొక్క దర్శనమందు హెచ్చరించెను (ప్రక॥ 16–18 అధ్యాయములు).
- మారుమనస్సు పొందినవారు, దేవుని ధవళ సింహాసనము ఎదుట వారి అంత్యతీర్పును కూడ యోహాను దర్శనమందు ప్రకటించబడెను.
- మనము ఎప్పటికినీ క్రీస్తుతో పరిపాలన చేయుచు, నివసించు, నూతన ఆకాశము, నూతన భూమి ఎక్కడైతే కన్నీరుండదో, శాపముండదో, బాధవుండదో కూడ యోహాను దర్శనమందు ప్రకటించెను (ప్రకటన 21–22 అధ్యాయములు).

*మన స్పందన :*

- మన కుటుంబములతో సహితము, దేవుడిచ్చిన గొఱ్ఱెలను కాయుటకు ఏమందమీద మనలను వుంచెనో వాటి విషయమై జాగ్రత్త కలిగియుండవలెను (అ.కా॥ 20:28–32).
- వారి సామర్థ్యమును నిరూపించుకోన్న పరిపక్వత చెందిన విశ్వాసులను బాధ్యతగల నాయకులుగా ఏర్పరచవలెను (1 తిమోతి 3 అద్యాయము).
- ఎవరైతే చీలికలకు కారణమైనవారుగా వుంటారో వారిని బహిష్కరించుము (తీతు 3:10–11).
- సమాజము బలహీనము కాకుండునట్లు, క్రీస్తు ప్రకటన 2–3 అధ్యాయములందు హెచ్చరించునట్లు, సామన్యమైన చిన్నచిన్న తప్పులను చేయుట మానుకొనవలెను.

- ప్రతి దినము నూతన పరచబడునట్లు పరిశుద్ధతను వెదకవలెను (2 కొరిం॥ 4:16–18).
- శ్రమనొందు విశ్వాసులకు, నిత్యబహుమానము గలదని స్థిరపరచుము (1 పేతురు 1:6–9; 1 యోహాను 3:1–3).

**లూసీఫరు :** (సంబంధిత విషయములు : పరలోకమునుండి సాతానుడు పడిపోవుట, ఆత్మీయయుద్ధము, సాతానుడు యేసును శోధించుట, దయ్యము).

***పాత నిబంధన :*** "బబులోను రాజు" లూసీఫరు, సౌందర్యమైన దూత, గర్వించి పరలోకమునుండి పడిపోయెను, మన శత్రువైన అపవాదిగా మారెను. యెష 14:3–13; ఈ సంఘటన సృష్టియారంభమునకు పూర్వము జరిగెను, కాని రాజ్యము విభజింపబడునంతవరకు బయలు పరచబడలేదు.

***క్రొత్త నిబంధన :*** దేవుని ప్రజలకు వ్యతిరేకముగా సాతానుడు నిరంతరము పోరాడును.

- పరలోకములో యుద్ధము తరువాత, సాతానుడు అతనితోకలసిన దూతలు పరలోకము నుండి పడద్రోయబడిరి. (ప్రక॥ 12:7–9).
- యేసును అపవాదిశోధించెను (మత్త 4 అధ్యాయము)
- మన హృదయమందు విత్తబడిన వాక్యమును ఎత్తుకొనిపోవు అపవాది పంపిన దురాత్మల విషయమై యేసు హెచ్చరించెను (మత్త॥ 13 అధ్యాయము).
- యేసును అప్పగించునట్లు యూదాలో అపవాది దూరెను. (యెహాను 13:21–30, 18:1–12).
- విశ్వాసులైన అననీయ, సప్పీరాలు సహితము పాపము చేయుటకు అపవాది కారణమాయెను (అ.కా॥ 5:1–11).

***మన స్పందన :***

- అపవాదిని ఎదురించుడి అప్పుడువాడు మీయొద్దనుండి పారిపోవును (యాకోబు 4:7)
- ఎవడిని మ్రింగుదునాయని గర్జించుచూ తిరుగు అపవాది విషయమై జాగ్రత్తయని పేతురు హెచ్చరించెను (1 పేతురు 5:8–9).

## ఇశ్రాయేలీయులు బబులోనులో చెఱపట్టబడిన కాలములోని సంఘటనలు మరియు శేషము తిరిగివచ్చుట, గతంలో సంభవించినవాటితో

**ఇశ్రాయేలీయులను బబులోను చెఱ** (సంబంధిత విషయములు : మొర్దెకై, దానియేలు, విశ్వాసుల భద్రత, యేసు మంచికాపరి).

***పాత నిబంధన :*** చెఱలో నున్నప్పుడు ఆయననే ఆరాధించిన శేషమును దేవుడు కాపాడెను.

- ధైర్యముగల రాణియైన ఎస్తేరుకు తన మేనమామయైన మొర్దెకై సహాయము చేసెను. దేవుని శత్రువులను నశింపజేయు ప్రణాళిక వేసెను. (ఎస్తేరు గ్రంథము).
- దేవుడు దానియేలు యొక్క ముగ్గురు స్నేహితులను మండుచున్న అగ్నిగుండము నుండి కాపాడెను (దానియేలు 3 అధ్యాయము) మరియు దానియేలును సింహముల గుహ నుండి రక్షించెను (దానియేలు 6 అధ్యాయము).

***క్రొత్త నిబంధన :*** తనను వెంబడించువారికి తన చేతిలో ఎప్పటికిని భద్రతను మంచి కాపరియైన యేసు వాగ్దానము చేసెను. (యోహాను 10:7–39).

***మన స్పందన :*** తన పిల్లలను ఎన్నటెన్నటికిని తనహస్తమునందుంచుకొను దేవునియొక్క అనంతమైనకృప యందు నమ్మకముంచుదుము (రోమా 8:28–39).

**ఎజ్రా, సంస్కారకుడు** (సంబంధిత విషయములు : బబులోను చెఱనుండి తిరిగివచ్చుట, నెహెమ్యా, ఆత్మీయవరములు).

***పాత నిబంధన :*** తన ప్రజలను పునఃరుద్ధరించి మరియు ఆయనను సేవించుటకొఱకై దేవుడు నమ్మకమైన నాయకులను సిద్ధపరచెను.

- పర్షియారాజైన కోరెషు, బబులోనులోనున్న ఇశ్రాయేలీయులు, వారి దేశమును మరియు మందిరమును పునః నిర్మించుకొనునట్లు తిరిగి వెళ్లుటకు అనుమతించెను (ఎజ్రా 1 అధ్యాయము).
- తిరిగివచ్చిన యూదులు గొప్ప సంతోషముతో, కన్నీటితో కేకలువేయుచు మందిరమును తిరిగికట్టుటకు ప్రారంభించెను. (ఎజ్రా 3 అధ్యాయము).
- యెరుషలేము తిరిగి కట్టునట్లు నెహెమ్యా, రాజైన అర్తహషస్త యొక్క అనుమతి పొంది, తిరిగివచ్చి శిధిలమైన గోడలను పరీక్షించెను (నెహెమ్యా 1-2 అధ్యాయములు)
- ఎంతో వ్యతిరేకత మధ్య, నెహెమ్యా యెరుషలేము గోడలు కట్టుటకు ఆయుధము ధరించిన పనివారిని నడిపించెను. (నెహెమ్యా 3-4 అధ్యాయములు).
- ప్రజలు దేవునివాక్యమందు లక్ష్యముంచిరి, వారి పాపములు ఒప్పుకొనిరి, నూతనపరచబడిన గొప్పదేశమందు మారుమనస్సు నొందిరి. (ఎజ్రా 8-9 అధ్యాయములు).

***క్రొత్త నిబంధన :*** ఒకరికొకరు పరిచర్య మరియు అవసరతలలోనున్న వారికి సహాయముచేయునట్లు మనలను నడిపించుటకు దేవుడు పరిశుద్ధాత్మద్వారా వరములు మరియు శక్తినిఇచ్చును.

- యేసు మారుమనస్సు పొందిన పాపులతో భుజించెను మరియు వారికై దేవుని కృపను తెచ్చెను (మార్కు 2:13-17).
- ఆత్మీయవరముల గల ఇతరులతో ఐక్యతకలిగి, మన ఆత్మీయవరములతో సంఘమందు ఒకరికొకరము పరిచర్య చేయుటకు ప్రేమతో వుపయోగించెదము (1 కొరం॥ 12:14-31).
- పౌలు తన శిష్యులతో ఇతర నాయకులను సిద్ధపరచుకుని మరియు యీశిక్షణాపద్ధతి హెచ్చుగునట్లు కొనసాగించుదని చెప్పెను. (తీతు 1:5; 2 తిమోతి 2:2).

***మన స్పందన :*** విశ్వాసముతో దేవునిపనికొఱకు మన ప్రజలను సిద్ధము చేయుటలో ప్రణాళికను సిద్ధము చేయవలెను. (ఎఫెసి॥ 4:11-16).

ఎక్కడ అవసరత ఎక్కువగానున్నదో అక్కడకు నూతన పనివారిని నియమించి పంపించవలెను (అ.కా॥ 13:1-3; తీతు 1:5).

## యేసులోకమందు జీవించినకాలపు సంఘటనలు

- **యేసు జీవితము :** (సంబధిత విషయములు : అపోస్తలులు ఎన్నుకోబడిరి, జయోత్సాహముతో ప్రవేశము, సిలువ, పునరుత్థానము, ఆరోహణము).
- యేసు జననము : మత్త 1-2 అధ్యాయములు; లూకా 2 అధ్యాయము.
- యేసు బాప్తీస్మము : మత్త 3 అధ్యాయము.
- అపవాది యేసు ను రోధించుట : మత్త 4 అధ్యాయము.
- యేసు పన్నెండ్రుగురు శిష్యులను ఏర్పరచుకొనుట, (వారే తరువాత అపోస్తలుఅయ్యిరి) మత్త 4:18-21; 9:1-13; యోహాను 1:35-51; మార్కు 3:13-19).
- యేసు రూపాంతరము : మత్త 17 అధ్యాయము.

- యేసు జయోత్సాహముతో యెరుషలేము ప్రవేశించుట (మట్టఆదివారము) మత్త 21 అధ్యాయము.
- యేసు యొక్క గొప్పఆజ్ఞ, ప్రజలందరిని శిష్యులనుగాజేయుట, పరిశుద్ధాత్మశక్తితో మారుమనస్సు, పాపక్షమాపణ ప్రకటించుట (మత్త ॥28:18-20; మార్కు 16:15-16; లూకా 24:46-48; యోహాను 20:21-23; అ.కా॥ 1:8).
- యేసు యొక్క ఆరోహణము : లూకా 24:50-53.

## యేసు మహిమలో ఆరోహణమైన తదుపరి సంభవములు

**పెంతెకోస్తునాడు పరిశుద్ధాత్మడు దిగివచ్చుట :** (సంబంధిత విషయాలు : స్తెఫను, పెంతెకోస్తు, సంఘ ఆలోచనాసభా, పంపబడినపనివారి జట్టు, తీర్పు).

- పెంతెకోస్తునాడు యూదులైన విశ్వాసులమీదికి పరిశుద్ధాత్ముడు దిగెను (అ.కా॥ 2 అధ్యాయము).
- పాత నిబంధన చరిత్ర నుండి వారి పితరులు తరతరములుగా దేవుని ఎదిరించిరో చూపించినందులకు క్రీస్తు విరోధులు స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపిరి (అ.కా॥ 7 అధ్యాయము).
- మొట్టమొదటి అన్యులైనవారి సంఘము : మారుమనస్సు నొందిన అన్యులు కూడ పరిశుద్ధాత్మను పొందిరి. (అ.కా॥ 10 అధ్యాయము).
- పంపబడిన సేవకుల మొదటిజట్టు (అ.కా॥ 13-14 అధ్యాయములు).

**సంఘముల మొదటి ఆలోచన సభ :** అ.కా॥ 15 అధ్యాయము

- అంతిమ తీర్పు : ప్రకటన 20:11-15
- యేసు ప్రభురాత్రి భోజనము ఏర్పరచెను. మత్త॥ 26:17-29.
- గెత్సెమనె తోటలో యేసు యొక్క వేదన మరియు బంధింపబడుట. మత్త॥ 26:36-56.
- ఎందరో అధికారులయెదుట యేసు యొక్క విచారణలు. మార్కు 14:55-64; యోహాను 18:28-40; 19:1-16.
- యేసు సిలువ వేయబడుట : మత్తయి 27; మార్కు 15; లూకా 23; యోహాను 19:17-37.
- యేసు సమాధి చేయబడుట : యోహాను 19:38-42.
- యేసు పునరుత్థానము మరియు ప్రత్యేకతలు : మత్తయి 28; యోహాను 20-21 అధ్యాయములు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net